నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914


విజయవాడ సంపుటి : 60 సంచిక : 10 • పేజీలు : 12 • బుధవారం 9 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati





# తప్పిన ఎగ్జిట్ పోల్ అంచనాలు

- హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి - ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం

- 90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం - మరోమారు విపక్షపాత్రకు

పరిమితమైన కాంగ్రెస్ - కశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమికి సంపూర్ణ మెజార్టీ - నేషనల్

కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6 - ఒమర్ సిఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం

**చండీఘర్,అక్టోబరు 8 :** హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై

మిగతా 7లో



# గడిచిన ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం..




◆ ఢిల్లీలో కేంద్రమంత్రులతో చంద్రబాబు నాయుడు భేటీ

◆ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ,అమరావతి ఔటర్‌పై చర్చలు..

◆ కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో బాబు భేటీ

◆ ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబరు 8 :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటన రెండో రోజు బిజీగా కొన సాగింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. కేంద్ర

మిగతా 7లో

## 7వ రోజు



శ్రీ సరస్వతీ దేవిగా అమ్మవారు



7లో

## జాతీయచలన చిత్ర అవార్డులు

రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న చిత్ర ప్రముఖులు

## జైరామ్ రమేశ్ సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ,అక్టోబరు 8 :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఓవైపు జరుగుతుండగా ట్రెండ్స్‌ను ఈసిఐ వెబ్‌సైట్ తప్పుదారి పట్టిస్తోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు చేశారు. అప్‌డేటెట్ ట్రెండ్స్‌ను చాలా నెమ్మదిగా అప్‌లోడ్ చేస్తోందని విమర్శించారు. పాత బడిన, తప్పుదారి పట్టించే సమాచారాన్ని షేర్ చేయాలని అధికార యంత్రాంగంపై బీజేపీ ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోందా?

మిగతా 7లో

## జాతీయ రహదారులపై మెరుగైన సౌకర్యాలు..

- కొత్త పాలసీని ప్రారంభించిన గడ్కరీ



**దిల్లీ,అక్టోబరు 8 :** జాతీయ రహదారుల వెంబడి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. హైవేలపై ప్రయాణించే వారికి స్వచ్ఛమైన టాయిలెట్లు, బేబీ కేర్ రూమ్స్ వంటి సౌకర్యాలు లభించనున్నాయి.దీనికోసం ఉద్దేశించిన హంసఫర్ పాలసీని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం ప్రారంభించారు. ఈ పాలసీ ప్రకారం పెట్రోల్ పంపుల వద్ద టాయిలెట్లతో పాటు వీల్‌చైర్లు, ఈవీ

మిగతా 7లో

## భౌతిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు పురస్కారం



**స్టాక్‌హోం,అక్టోబరు 8 :** భౌతిక శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు ఈ

మిగతా 7లో

## ప్రభుత్వ తీరుకు వైద్యులు నిరసనలు..

- కోల్‌కతా ఆర్‌జికర్ ఆస్పత్రిలో అనూహ్య ఘటన..

- 50 మంది వైద్యులు మూకుమ్మడి రాజీనామా..




**కోల్‌కతా,అక్టోబరు 8 :** కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు వైద్యులు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు

మిగతా 7లో

## అందరికీ సమాన హక్కులు



◆ ప్రతి ఒక్క కులాన్ని,మతాన్ని గౌరవించుకోవాలి

◆ ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడవద్దు

◆ మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్

7లో

## బాలికపై అఘాయిత్యం అమానుషం



◆ పిఠాపురం బాలికపై అత్యాచార ఘటన..

◆ తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

◆ బాలికకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

◆ ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలి

**పిఠాపురం,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం డంపింగ్ యార్డు దగ్గర జరిగిన అఘాయిత్యం గురించి తెలిసి చాలా బాధ

మిగతా 7లో



## ఎపి లాయర్ల బస్సు ప్రమాదం..

◆ సుంకర రాజేందప్రసాద్ సతీమణి జ్యోత్స్న మృతి

◆ విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరం..

**అమరావతి, అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** రాజస్థాన్ ముఖ్యమంత్రి బజన్ లాల్ శర్మతో ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 7లో

## వాస్తవాలు మాట్లాడాలి



◆ వరదనష్టం పంపిణీపై దుష్ప్రచారమా..

◆ వరదలు వచ్చిన 15-20 రోజుల్లోనే బాధితులకు ప్రభుత్వం పరిహారం

◆ వైసిపి తీరుపై మండిపడ్డ టిడిపి..

**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రప్రత్రిక):** వరద నష్ట పరిహారం పంపిణీపై వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని ఉమ్మడి కృష్ణా జిల్లా తెదేపా ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం

మిగతా 7లో

## ఎపిలో నూతన మద్యం పాలసీ..!



◆ మద్యం షాపుల టెండర్లకు నేడు ఆఖరు తేదీ..

◆ ఈ రోజు 12,036 అర్జీలు వచ్చినట్టుగా అధికారులు వెల్లడి

◆ కొన్ని జిల్లాలలో మద్యం షాపుల దరఖాస్తులకు తీవ్రమైన పోటీ

◆ మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం..

◆ ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యంషాపులకు 1519 దరఖాస్తులు..

**అమరావతి,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం షాపులను రద్దుచేసి ప్రైవేట్ వారికి మద్యం షాపుల లైసెన్సులు ఇచ్చేం దుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో

మిగతా 7లో



## ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకలు

◆ మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు..

◆ నేడు సరస్వతీదేవిగా అమ్మవారి దర్శనం

◆ నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు దంపతులు

**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రప్రత్రిక):** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గాదేవి మంగళవారం మహాలక్ష్మి దేవి అలం కారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారిని

మిగతా 7లో

## ఎపిలో రూ.50లకే టమాటా విక్రయాలు

◆ టమాటా,ఉల్లి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

◆ ఎపి వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

◆ రైతు బజార్లలో ధరల పట్టిక తప్పని సరిగా ఏర్పాటు చేయాలి

◆ టమాటా విక్రయాలు నేటి నుంచే చేపట్టాలని అధికారులకు ఆదేశాలు




**అమరావతి,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** ఏపీలో కిలో రూ. 50లకే టమాటా విక్రయాలు జరుపా లని ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టమాటా, ఉల్లి ధరల పెరుగుదల ని యంత్రణకు తక్షణ చర్యలు తీసు కోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు అధి కారులను ఆదేశిం చారు. టమాటా, ఉల్లి ధరల

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# కశ్మీర్ ఫలితాలు బిజెపికి దెబ్బ!

కేంద్రంలోని బిజెపి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నా ..ప్రజలు పెద్దగా ఆమోదించడం లేదు. ప్రజలు వాటిని గుర్తించడం లేదు. ప్రజలు తమ జీవికకు సంబంధించి మాత్రమే ఆలోచిస్తారు. దేశం గురించి ఆలోచించే స్థితిలో లేరు. అందుకే దేశం రెండువేల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గింది. దేశం ముక్క చెక్కలయ్యింది. అయినా ప్రజల్లో ఇది నా దేశం అన్న భావన రావడం లేదు. ఇజ్రాయిల్ తరహాలో ఇది నా జన్మభూమి అన్న భావన కలగడం లేదు. దేశంతో ఉన్న అనుబంధం తెగిపోవడమే ఇందుకు కారణం. విభజన సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయలేక పోయారు. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున సాగినా స్వరాజ్యం సిద్ధించడంలో ఆలస్యానికి ప్రజల్లో పట్టుదల లేకపోవడమే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా ప్రస్తావన ఎందుకంటే..కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు.. అయోధ్యలో రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం తరవాత జరిగిన ఎన్నికలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టంగా గోచరమయ్యింది. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పూర్తిగా అధికారం పొందలేకపోయింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రలజు బిజెపియేతర పార్టీలకు పట్టం కట్టారు. ఇలా ఎందుకు జరుగుతుందో అని బిజెపి పాలకులు లెక్కలు వేయడం లేదు. 370 రద్దు చేసిన తరవాత కాశ్మీర్ తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల ప్రజలు హర్షించారు. అయోధ్య ఆలయ నిర్మాణం తరవాత కూడా దేశమంతా, ప్రపంచమంతా హర్షించింది. కానీ ఓట్లు మాత్రం బిజెపికి పడలేదు. ఇక్కడ ఓట్లు వేరు..విధాన నిర్ణయాలు వేరని బిజెపి గుర్తించడం లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసిందే. అలాగే ప్రజల బాగోగులు, వారి సమస్యలను కూడా చర్చించా ల్సిందే. కానీ బిజెపి అలా చేయడం లేదు. దీంతో ప్రజలు బిజెపి నిర్ణయాలను స్వాగతించినా..ఓట్లను మాత్రం వేయడం లేదు. ఈ విషయంలో బిజెపి అధ్యయనం చేయడం లేదనే చెప్పాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించడం వేరు..విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వేరని గుర్తించలేకపోతోంది. ప్రజలకు కావాల్సింది బతకడానికి అనువైన పరిస్థితులు. పనిచేసుకునేలా ఉపాధి అవకాశాలు రావాలి. పరిశ్రమలు రావాలి. విద్య, వైద్య రంగాల్లో పరిస్థితులు మెరుగు పడాలి. పన్నుల హేతుబద్ధీకరణ జరగాలి. పేదలు నేరుగా పాఠశాలలకు వెళ్లి చదువుకోగలగాలి. జబ్బు చేస్తే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించు కోగలగాలి. అలాంటి వాటిపై దృష్టి పెట్టడంలో బిజెపి పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. విద్యావైద్య రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రవాణా సౌకర్యాలు మెరుగు పడాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలగాలి. ఇవన్నీ చేసేందుకు అవసర మైన నిధులు కేటాయించాలి. రవాణా ధరలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రూపాయికి విలువ లేని కాలమిది. వంద రూపాయాలకు భోజనం దొరకని గడ్డుకాలమిది. ఇలా ఎందుకు జరుగుతుందో..ఎందుకు దరలు విపరీతంగా పెరుగుతున్నాయో అన్న విషయాలపై కేంద్రం చర్చించడం లేదు. విశ్లేషించడం లేదు. ఇకపోతే ఉపాధి కోసం సొంతంగా కాళ్లపై నిలబడాలనుకునే వారికి రుణాలు విరివిగా దక్కాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలు తక్కువ వడ్డీలకు దక్కాలి. పనిచేసేందుకు అవకాశాలు రావాలి. కానీ అలా జరగడం లేదన్న విషయం గుర్తించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపతేం చేసే దిశగా ప్రయత్నాలు సాగడం లేదు. మోడీ మాటలు కోటలు దాటడం లేదు. అందమైన మాటలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని గుర్తించాలి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న సామెత ఇప్పుడు బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో,నేటి జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే స్పష్టం అవుతుంది. 500 ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టినా, ఆర్టికల్ 370 రద్దు చేసినా బీజేపీకి చేదు ఫలితం ఎదురైంది. రామ మందిరాన్ని కట్టించి హిందువుల చిరకాల కోరికను నిజం చేసి చూపించారు ప్రధాని మోదీ. అవాంతరాలు, అడ్డంకులు..కోర్టు కేసులు..వివాదాలు అన్నీ ఒక్కొటిగా దాటుకుని భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేశారు. రాముడి ప్రతిష్ఠ జరిపారు. దేశమంతా హర్షించింది. అయోధ్య రాముడి సమస్యకు ఇన్నాళ్లకు ఓ పరిస్కారం దక్కిందని దేశ ప్రజలు సంతోష పడ్డారు. అయితే రామ మందిరం నిర్మాణం పూర్తి చేశామన్న ఉత్సాహంతో లోక్ సభ ఎన్నికలకు దిగిన బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. అయోధ్య అసెంబ్లీ ఉన్న ఫైజాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని ఇండీ కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ గెలుచుకుంది. అంటే ఇన్నేళ్ల కలను తీర్చిన అయోధ్య ప్రజలు చుట్టు పక్కల నియోజకవర్గాల వాళ్లు బీజేపీని తిరస్కరించారు. ఇది బీజేపీకి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. అంటే అయోధ్య ఆలయం వద్ద చుట్టుపక్కల ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. అయోధ్ అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన వారు ఆనందంగా లేరు. వారికి తగిన పరిహారం దక్కలేదు. తాజాగా రెండో షాక్ తగిలింది. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో విలీనం చేసినా ఫలితలం లేకుండా పోయింది. కారణం అప్పటికే అక్కడి హిందువులను తన్ని తరిమేశారు. దీంతో అక్కడ పూర్వం నుంచి ఉంటూ వచ్చిన హిందువులు, పండిట్లను కాశ్మీర్‌కు తిరిగి తీసుకుని రాలేక పోయారు. ఆర్టికల్ 370 రద్దు కోసం బీజేపీ ప్రభుత్వం ఏళ్లుగా వ్యూహం పన్నింది. ఫలితంగా కశ్మీర్ రాష్ట్రం హోదా కోల్పోయి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్ము కశ్మీర్ , లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలు కొత్త ప్రయాణం మొదలు పెట్టాయి. 370 రద్దు తర్వాత తొలిసారిగా అక్కడ ఎన్నికలు జరిగాయి. పాకిస్థాన్ కబంధ హస్తాల్లోనూ..వేర్పాటు వాద శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్న కశ్మీర్‌ను పూర్తిగా దేశం చేతుల్లోకి తెచ్చుకునేలా.. చేసిన చర్యకు దేశభక్తితో ప్రజలంతా ఉప్పొంగిపోయారు. కానీ స్థానికంగా ఉన్నవారు మాత్రం పాక్ మనస్థత్వం నుంచి బయటపడలేదు. అందుకే అక్కడి ప్రజలు బీజేపీకి పట్టం కట్టలేదు. ఛాందసవాద పార్టీలకే ప్రజలు ఓటేశారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీని గద్దె దింపాలని కాంగ్రెస్ దేశంలోనే చాలా విపక్షాలు ఏకం చేసి ఇండీ కూటమిగా ఏర్పడ్డాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఊహించనంత పోటీ ఇచ్చింది కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి. సొంతంగా 99 ఎంపీ స్థానాలు గెలుచుకుని బీజేపీ ఆధిక్యాన్ని తగ్గించటమే కాదు..పార్లమెంటులో బీజేపీ ఆటలు సాగే అవకాశం లేనంత పెద్దశక్తిగా నిలబడింది. మొత్తంగా ప్రజలు నిత్యం ఎదురయ్యే సమస్యలకే ప్రాధాన్యం ఇస్తారని పాలకులు గుర్తించాలి.

# తోకలేని పిట్ట తొంభై ఆమడలు దూరం



“ తోకలేని పిట్ట తొంభై ఆమడలు దూరం పోతుంది” అన్న సామెతను అక్షరాలా నిజం చేస్తూ అతి తక్కువ ధరకే సేవలందిస్తున్న తపాలాకు, గ్రామీణ ప్రజలకు మధ్య అనుబంధం శతాబ్దాల నాటిది. ఐక్యరాజ్య సమితి చేపట్టిన తీర్మానాన్ని అనుసరించి ప్రతి సంవత్సరం అక్టోబర్ 9వ తేదీని అంతర్జాతీయ తపాలా దినోత్సవంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తున్నది. చరిత్రను తిరిగి చూస్తే లోకి “మెసెంజర్ల” రూపంలో తపాలా సర్వీసులుండేవి. వీళ్లు నడిచి లేదా గుర్రాల మీద వెళ్లి రాత ప్రతుల్ని అటూ ఇటూ చేర వేసేవారు. 1600 – 1700 సంవత్సరాలలో అనేక దేశాల వారు జాతీయ తపాలా వ్యవస్థలను నెలకొల్పుకొని ఆయా దేశాల నడుమ తపాలా సౌకర్యాల్ని అందించు కునేందుకు “ద్వైపాక్షిక ఒప్పందాలు” చేసుకున్నారు. 1800 సంవత్సరం నాటికి ఇలా ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నవారు భారీగా తేలారు. దీంతో అంతర్జాతీయ తపాలా పంపిణీ క్లిష్టంగా, అసంపూర్తిగా, అసమర్థ వంతంగా మారి పోయింది. అమెరికాకు చెందిన పోస్ట్ మాస్టర్ జనరల్ మాంట్ గోమెరి బ్లెయిర్ 1863 లో 15 యూరొపియన్ దేశాలు, అమెరికన్ దేశాల ప్రతినిధులతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసాడు . ఈ సదస్సులో అంతర్జాతీయ పోస్టల్ సర్వీసులపై పరస్పర ఒప్పందాల కోసం ప్రతినిధులు అనేక సాధారణ సూత్రాలను వెల్లడించారు. కాని ఒక అంతర్జాతీయ ఒప్పందం మాత్రం కుదరలేదు. 1874 లో నార్త్ జర్మన్ కాన్ ఫెడరేషన్‌కు చెందిన ఓ సీనియర్ పోస్టల్ అధికారి హెయిన్ రిచ్ బనీ స్టీఫెన్ స్విట్జర్లాండ్ లోని బెర్నెలో 22 దేశాల ప్రతినిధులతో ఒక సదస్సు ఏర్పాటు చేశాడు. ఆ ఏడాది అక్టోబరు తొమ్మిదో తేదీన ప్రతినిధులు “బెర్నె ఒప్పందం”పై సంతకాలు చేసి జనరల్ పోస్టల్ యూనియన్‌ను నెలకొల్పారు. ఈ యూనియన్ లో సభ్య దేశాలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. యూనియన్ పేరు 1878 లో “యూనివర్షల్ పోస్టల్ యూనియన్” గా మారింది. ఇది 1948 లో ఐక్య రాజ్య సమితికి ప్రత్యేక ఏజెన్సీగా రూపాంతరం చెందింది. 1969 లో అక్టోబరు 1 నుంచి నవంబరు 16 వ తేదీ వరకు జపాన్ టోక్యో లో 16 వ యూనివర్షల్ పోస్టల్ యూనియన్ కాంగ్రెస్ ను నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సులో ప్రతినిధులు అక్టోబరు 9 వ తేదీన “వరల్డ్ పోస్టల్ డే” ని నిర్వహించాలని తీర్మానించారు. అప్పటి నుండి, తపాలా సేవల యొక్క అవసరాన్ని గుర్తిస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 9 న ఈ ప్రపంచ తపాలా దినోత్సవమును జరుపు కుంటున్నారు. “దినాదినాభివృద్ధి చెంది, రోజు వారీ ప్రజల జీవితాలు మరియు వ్యాపారాలలో తపాలాశాఖ పోషించే పాత్రను గూర్చి ప్రజల్లో అవగాహనను రేకెత్తించడం మరియు దేశాల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో తపాలా శాఖ ఔన్నత్యాన్ని తెల్పడం కోసం ఈ రోజును జరుపు కుంటారు. ఒక చిన్న పాయగా మొదలైన తపాలా విధానం తరువాత అన్ని దేశాలకు వేగంగా పాకి పోయింది. 1800 నాటికి ప్రపంచ తపాలా వ్యవస్థ ఏర్పడింది. కాగా 1837లో మన దేశంలో తపాలా వ్యవస్థ ప్రారంభమైంది. “భారత తపాలా శాఖ”ను అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం అక్టోబర్ 1,1854న ఏర్పాటు చేసింది. తపాలా బిళ్ళ (పోస్టల్ స్టాంప్) అప్పటి సింధ్ (ఇప్పటి పాకిస్తాన్) ప్రాంతంలో తొలుత వాడుకలోకి వచ్చింది. పోస్టల్ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు కాకముందే భారత్‌లో మొదటిసారి “వారెన్ హెస్టింగ్స్” కోల్‌కత కార్యాలయంలో 1774లో “మొదట తపాలా కార్యాలయాన్ని” తెరిచారు. ప్రపంచం లోని తపాలా శాఖలన్నింటిలో భారత తపాలా రారాజు లాంటిది. భారత దేశంలో మార్చి 31,2015 నాటికి 1,54,939 తపాలా కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో 1,39,222(89.86%) గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు ఉన్న తపాలా కార్యాలయాలు 23,344 మాత్రమే. చిన్ననాటి నుండి పాఠశాల రోజుల్లో రాసిన హెడ్‌మాస్టర్‌కు సెలవు చీటీ నుంచి కాలేజీ రోజుల్లో ఖర్చుల కోసం తల్లిదండ్రులకు రాసే ఉత్తరం, స్నేహితులతో సత్సంబంధాలు పాదు కొల్పేందుకు, అనంతరం జీవితానికో అర్థం తెచ్చి పెట్టే ఉద్యోగం కోసం చేసే దరఖాస్తుకు అంటించే తపాలా బిళ్ళలు... ఇలా ఎన్నెన్నో విషయాలు జీవితాలతో ముడి వేసుకున్నాయి. ఉత్తరం అందుకోవడం, రహస్యంగా విప్పి చదువు కోవడం, ఎవరైనా వస్తుంటే దిండు కింద దాచు కోవడం ప్రేమికులకు ఖర్చులేని ఓ మధురానుభూతి. దూరంగా సైన్యంలోనో, మరో ఉద్యోగంలోనో ఉన్న భర్తో, కొడుకో ఉత్తరం రాస్తాడనీ, క్షేమ సమాచారం చెబుతాడనీ వీధి వంక చూస్తూ గడిపే కాలం ఇంకా మధురమైనది. తరతరాలుగా తమ జీవన స్రవంతిలో ఈ తపాలా ఉత్తరం పట్ల తమకు గల మమకారాన్ని చిన్నా, పెద్దా తేడా లేకుండా స్త్రీ, పురుష బేధం పాటించకుండా ప్రతి ఒక్కరూ చాటుకున్నారు. అయితే సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఉత్తరాలు రాసుకునే తరం అంతరించి పోయింది. ఇంటికి వచ్చిన ఉత్తరాలను పొడవాటి ఇనుప కమ్మీకి గుచ్చిఉంచడం. అవసర మైనపుడు మళ్లీ తీసి చదువు కోవడం రెండు మూడు దాశాబ్దాల క్రితం ప్రతి ఇంటా ఉండేది. ఆడపిల్ల చదివి ఊళ్లేలాలా ఉత్తరాలు చదువుకో గలదు చాలు అన్న కాలం కూడా అదే రోజులు మారి, కంప్యూటర్, మొబైల్ ఫోన్లు, అంతర్జాలం అందుబాటులోకి వచ్చిన నేటికాలంలో ఉత్తరాలు రాయటం దాదాపు లేదనే చెప్పాలి. ఇపుడు పోస్ట్ అంటే బ్యాంకు నుంచి, సెల్ ఫోన్ కంపెనీల నుంచీ వచ్చే పార్శల్లు, బిల్లులు, డేటా వివరాలు మాత్రమే. కానీ ఆ రోజుల్లో చాలా తక్కువ ఖర్చుతో సమాచారాలు అందేవి. వందల, వేల మైళ్ల ప్రయాణం చేసి వచ్చే ఆ తోక లేని పిట్ట కోసం ఆతృతగా ఎదురు చూసి “పోస్ట్” అన్న కేక వినగానే ఉరుకులు, పరుగులతో అందుకునే ఉత్తరాల్లో ఎన్నో విశేషాలు , అనేక కమ్మని కబుర్లు, కెరీర్ కు బాటలు... మంచి ఉత్తరం అందుకున్నప్పుడు కలిగే సంతోషం అంతా ఇంతా కాదు. అలాగే మనియార్డర్లు.. సంతోషంతో పోస్ట్ మ్యాన్ కు ఈనాం ఇచ్చే ఆనవాయితీ నెలకొని పోయింది. గతంలో సమాచార మార్పిడికి, క్షేమ సమాచారము తెలుసుకునేందుకు పోస్టు కార్డే(ఉత్తరం) ప్రధాన ఆధారం. పేదల నుండి ధనికుల వరకు ఎక్కువగా దీనిపైనే ఆధార పడేవారు. సమాచార రంగంలో రానురాను విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఉత్తరం ప్రాధాన్యం తగ్గుతున్న నేపథ్యంలో మార్పులను అందిపుచ్చుకుంటూ మనుగడను కొనసాగిస్తూనే ప్రత్యేకతను నిలబెట్టుకుంటోంది భారత తపాలశాఖ. పావురాల ద్వారా బట్వాడా నుంచి.. స్పీడు పోస్టు.. ఈ–మెయిల్ ఇలా దూసుకెళ్తున్న భారత తపాలా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని మూట గట్టుకుంది. ఉత్తర ప్రత్యుత్తరాల వారధులుగా అశేష సేవలందిస్తున్న ఈ విభాగం ప్రస్థానం “ఇంతింత్కె వటుడింత్కె” అన్నట్లు సాగింది. ప్రయివేటు రంగం నుంచి వచ్చిన పోటీని తట్టుకొని నిలబడుతోంది. రెండో అతి పెద్ద వ్యవస్థ తపాలశాఖ గతంలో ఉత్తరాలు బట్వాడాకే పరిమితం కాగా కాలక్రమంలో అనేక సేవల్లోకి మారింది. ప్రస్తుతం దేశంలో సుమారు ఆరు లక్షల మందితపాలా సిబ్బంది 1.10 లక్షల కార్యాలయాలతో సేవలందిస్తోంది. దేశంలో రైల్వే తర్వాత ఇదే అతి పెద్ద వ్యవస్థ. స్పీడు పోస్టు కోసం మనదేశంలో 180 కేంద్రాలున్నాయి. 100కు పైగా దేశాలకు ఈ సౌకర్యం ఉంది. ప్రపంచంలో ఏమూల నుంచ్కెనా “ఇ పోస్టు” చేస్తే క్షణాల్లో ఎంపిక చేసిన పట్టణాల్లో పోస్టుమన్ ద్వారా ఇంటికి అందుతుంది. బంగారు నాణాలు, ఫారెన్ ఎక్ఛేంజ్ కరెన్సీ మార్చుకోవడం లాంటి అనేక సౌకర్యాలు అందిస్తుంది. బిల్ మెయిల్ సర్వీసు. పెద్ద పెద్ద సంస్థలు, ఫ్యాక్టరీలు తమ సంస్థ ఆర్థిక నివేదికలు, బిల్లులు, ఇతరత్రా చేరవేత, గ్రామీణ మార్కెటింగ్ విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టిన మేఘదూత్ పోస్టుకార్డు, మరో ఎక్స్‌ప్రెస్ పార్సిల్ పోస్టు..2006లో ఇన్‌స్టెంట్ మనీ ఆర్డర్ సర్వీసు ఇలా సౌకర్యాలను మెరుగు పరుస్తోంది. కాలగమనం లో వచ్చిన మార్పులు దీనిపై పెను ప్రభావం చూపాయి . సెల్ ఫోన్లూ, కంప్యూటర్లూ, ఇతర సాంకేతిక సాధనాలు అందుబాటు లోకి వచ్చాక కార్డు అవసరం తగ్గి, ఇ–మెయిల్స్ చాలా వరకు ప్రస్తుతం పోస్టుకార్డు పాత్రను పోషిస్తున్నాయి. కొన్ని ప్రదేశాల్లో మాత్రం ఇప్పటికీ పోస్టుకార్డునే వినియోగిస్తున్నారు. **రామ కిష్టయ్య సంగనభట్ల**

# ఎన్నికల హామీలను అమలు చేయని ప్రజా ప్రతినిధులను రీకాల్ చేయాలి

ప్రజలకు పత్రికలకు స్వేచ్ఛా స్వాతంత్రాలు లేనప్పుడు సమాజంలో పౌర హక్కులు లోపించినప్పుడు దాన్ని పేరుకు ప్రజాస్వామ్యం అనవచ్చునేమో కానీ’ ప్రజల ప్రజాస్వామ్య మాత్రం కాదు. బిలోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ. సార్వత్రిక ఎన్నికల్లో ‘అసెంబ్లీ ‘లోకసభ సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు గెలిచిన తర్వాత తాము ఎన్నికల సమయంలో ఓటర్లకు ఇచ్చిన వాగ్దానాలు హామీలుమేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయడంలో విఫలమైతే చట్ట సభకు ఎన్నికైన అభ్యర్థి అధికార దుర్వినియోగానికి అవినీతికి పాల్పడితే ఎన్నుకున్న నియోజక వర్గ “ఓటర్లు కౌన్సిల్ గా” ఏర్పడి ప్రజాభిప్రాయం ద్వారా పదవీచ్యుతున్ని చేసే “రీకాల్ చేసే విధానాన్ని” చట్ట రూపంలోఅమలు చేయడానికి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణచెయ్యాలి. రీకాల్ విధానం సుపరిపాలన అభివృధి చెందిన దేశాలలో రీకాల్ విధానం అమలులో ఉంది. ఆ దేశాలలో చట్టసభ సభ్యుల్లో పారదర్శకత జవాబు దారీతనం .వుండడం వల్ల సుపరిపాలన ‘సుస్థిరాభివృద్ధి సంక్షేమం’ ప్రగతి ‘పురోగతి పరుగులు పెడుతుంది. ప్రజా ప్రతినిధుల నేరచరిత్ర సి.ఇ.సి నేరచరితులు ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చి చట్ట ప్రకారం నేర ఛరితుల అభ్యర్థిత్వాన్ని రద్దు చేసే సమగ్రమైన ఎన్నికల సంస్కరణలు న్యాయ సంస్కరణలు చేపట్టే అధికారం సి.ఇ.సి కి దాఖలు పరచాలి. చట్ట సభలకు ఉత్తమ ప్రజా ప్రతినిదులు ఎన్నిక కావటానికి న్యాయ పాలన సంస్కరణలు ప్రభుత్వం చేపట్టాలి. ఆదునిక డిజిటల్ సాంకేతిక తతో అభ్యర్థుల ఎంపిక ప్రతి రాజకీయ పార్టీఎన్నికలకు 6 నెలల ముందు ఆధునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్తమ అభ్యర్థుల గుర్తింపు ఎంపిక కొరకు నియోజక వర్గ ఓటర్ల అభిప్రాయాలను సేకరించాలి. ఓటర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. నియోజక వర్గంలో ఓటర్ల ప్రథమ ప్రాధాన్యం పొందిన అభ్యర్థికి టికెట్లు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తే టికెట్ కొరకు డబ్బులు ఇచ్చి కొనుక్కునే సంస్కృతికి తెరబడుతుంది. మేధావులు రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల అవగాహన వున్న రాజనీతి వేత్తలు చట్ట సభలకు ఎన్నికై. మెరుగైన సమాజ ఆవిర్భావానికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయి. ప్రజా విశ్వాసం వున్న ఉత్తమ వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతె రాజ్యాంగ లక్ష్యాలు ఉద్దేశాలు నెరవేరి సమాజం సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. ఈ విధానం ద్వారా ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని రాజకీయాలలో ధనికులు ప్రాబల్యాన్ని కార్పొరేట్ సంస్థలఅధినేతల ప్రవేశాన్ని అడ్డుకోవచ్చు. సి.ఇ.సి ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించాలి. ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణములో ఓటు వేసే పరిస్థితులు సి.ఇ.సి కల్పించాలి. అప్పుడే ఓటరు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుంది. గెలిచిన అభ్యర్థి అవినీతికి పాల్పడినట్లైతే ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఓటర్లు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులుబాటు కల్పించాలి. దీనివల్ల అధికార దుర్వినియోగం రాజకీయ అవినీతిని అరికట్ట వచ్చును. ప్రస్తుతం కొన్ని దేశాల్లో “రీకాల్ సిస్టమ్ “అమలులో ఉంది. ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ప్రభుత్వం మెరుగైన ప్రజా ప్రాతినిధ్య చట్టాల కోసం రాజ్యాంగ నసవరణ చెయ్యాలి .పొలిటికల్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చెయ్యాలికేంద్ర’ రాష్ట్ర ‘ప్రభుత్వాలు ఉద్యోగుల నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్’ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ నిర్వహించిన అర్హత పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఉద్యోగాల్లో నియమించిన విధంగా ప్రభుత్వం “అల్ ఇండియా పొలిటికల్ సర్వీస్ కమిషన్” ఏర్పాటు చేసి పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులు మాత్రమే సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేసే విధంగా విధి విధానాలు రూపొందించాలి. మేధావులుయువత రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించాలి. యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపాలి . సమర్థులను చట్ట సభలకు సభ్యులుగా ఎన్నుకోవాలి. జాతి తలరాతను మార్చేది రాజకీయాలే అన్న స్పృహ ఓటర్లలో ముఖ్యంగా యువతలో కలుగాలి. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే శక్తి యువతరందే అన్న వాస్తవాన్ని విస్మరించరాదు. యువత దేశ భవిత అన్న వాస్తవాన్ని మరువరాదు. యువత నవ రాజకీయాలకు నేతృత్వం వహించి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాల క్ష్యాల సాధనకు పునరంకితం కావాలి.

**నేదునూరి కనకయ్య**

# సంఘ సేవకురాలు మాసూమా బేగం

సంఘ సేవకురాలు, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి మహిళా మంత్రి. అంతే కాకుండా దేశంలోనే మంత్రి పదవిని అధిష్టించిన తొలి ముస్లిం మహిళ, బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా పనిచేసిన హైదరాబాదీ ముస్లిం సంప్రదాయ కుటుంబానికి చెందిన అలనాటి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాసూమా బేగం గారి జన్మదిన జ్ఞాపకం !మాసూమా బేగం గారుచిన్నప్పట్నుంచే సేవాకార్యక్రమాల్లో చురుగ్గాపాల్గొనేవారు. తల్లి ద్వారా సరోజనీనాయుడు గారితో పరిచయం ఏర్పడింది. 1928లో బొంబాయిలో తొలిసారిగా నిర్వహించిన అఖిల భారత మహిళా సదస్సులో పాల్గొన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో 1952లో జరిగిన ఎన్నికల్లో శాలిబండ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలు విలీనం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన తొలి ఎన్నికల్లో పత్తర్‌గట్టి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1960 జనవరిలో రెండో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ప్రభుత్వంలో మంత్రిగా చేరారు. కాంగ్రేసు పార్టీకి చెందిన రాజకీయ నాయకురాలు..మసూమా బేగం 1901, అక్టోబరు 7 న హైదరాబాదులో విద్యావంతుల కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి ఖదివే జంగ్ బహాదుర్ (మిర్జా కరీంఖాన్), తల్లి తయ్యబా బేగం భారతదేశపు ముస్లిం మహిళలలో తొలి పట్టభద్రురాలు. ఆమె మాతామహుడు హైదరాబాదులో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ స్థాపకుడైన ఇమాదుల్ ముల్క్ సయ్యద్ హుస్సేన్ బిల్‌గ్రామీ. ఈమె సోదరుడు అలీ యావర్ జంగ్ హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఆమెకు చిన్నతనం నుండి సంఘసేవలో ఆసక్తి ఎక్కువ. మసూమా బేగం విద్యాభ్యాసం మహబూబీయా బాలికల పాఠశాలలో జరిగింది....మసూమా బేగం గారు 1922లో ఈమె ఆక్స్‌ఫర్డులో చదివి తిరిగివచ్చిన తన కజిన్ హుసేన్ అలీఖాన్‌ను పెళ్ళి చేసుకొన్నారు. ఆమె భర్త డాక్టర్ హుసేన్ ఆలీ ఖాన్ ఆ తరువాతి కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల శాఖాధిపతిగా పనిచేశారు. మహిళలు పర్దా (ఏకాంతం) లో ఉండే ఇంటిలో అలనాటి ముస్లిం సమాజ కట్టుబాట్లలో ఆమె పెరిగినప్పటికీ , ఆమె భర్త ఆమెను పర్ధాను విడిచిపెట్టమని ప్రోత్సహించారు. ఆమె క్రమంగా అలా చేసి, చివరికి పర్దా కట్టుబాట్లకు వ్యతిరేకంగా పోరాడారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఆమె పూర్తిగా బురఖా ధరించడం లేదా పర్దా నిర్వహించడం మానేసారు. మసూమా బేగం పర్షియన్, ఉర్దూ మరియు ఇంగ్లీషు భాషలను అనర్గళంగా మాట్లాడేవారు మరియు చదివే వారు. వీరికి ఐదుగురు సంతానం (నలుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయి) – అలీఖాన్, అనీస్ హుస్సైన్, మీర్జా ఆసిఫ్ అలీఖాన్, నాసిర్ అలీఖాన్, రషీద్ అజర్ అలీఖాన్ ఉన్నారు. **రాజకీయ జీవితం.** మసూమా బేగం గారు ఇరవై సంవత్సరాల వయసులో 1921లో ఆమె తల్లి తయ్యబా బేగం మరణించడంతో, తల్లిచే స్థాపించబడిన “అంజుమన్–ఏ–ఖవాతీన్” అనే జాతీయ మహిళా సంస్థకు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. 1927లో హైదరాబాదులో ఏర్పడిన అఖిల భారత మహిళా సంస్థ యొక్క ఆంధ్ర శాఖ కార్యదర్శిగా తరువాత అధ్యక్షురాలిగా పనిచేశారు. మసూమా బేగం 1952లో శాలిబండ నియోజకవర్గం నుండి, 1957లో పత్తర్ ఘట్టీ నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికయ్యారు. నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా పనిచేసారు. 1962లో తిరిగి పత్తర్‌ఘట్టి నియోజకవర్గం నుండి పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి సలావుద్దీన్ ఒవైసీ చేతిలో ఓడిపోవారు. బేగం గారు 1927 నుండి ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ మహిళా హక్కులు మరియు ప్రయోజనాలకు



అంకితమైన స్త్రీవాద సంస్థలో పాలుపంచుకున్నారు మరియు రెండుసార్లు దాని ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 1957లో, ఆమె యొక్క అంతర్జాతీయ సంబంధాలు మరియు ఔట్రీచ్ బాధ్యతలు స్వీకరించారు మరియు 1962లో, ఆమె అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఆమె ఉన్న సమయంలో, ఆమె 1955లో కొలంబోలో జరిగిన ఇంటర్నేషనల్ అలయన్స్ ఆఫ్ ఉమెన్ యొక్క గోల్డెన్ జూబ్లీకి ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిందిబీ 1959లో, ఆమె జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి యొక్క ప్రభుత్వేతర సంస్థల రెండవ కాన్ఫరెన్స్‌లో మధ్యంతర కమిటీ సభ్యురాలిగా ఎన్నికైంది మరియు యుగోస్లేవియా మరియు ఇండోనేషియాలో జరిగిన అంతర్జాతీయ స్త్రీవాద సమావేశాలకు ప్రతినిధులకు నాయకత్వం వహించింది. ....భారతదేశంలో కుటుంబ నియంత్రణను అమలు చేసే ప్రయత్నాలలో బేగం చురుకుగా పాల్గొనేవారు. 1970వ దశకంలో, భారతదేశంలో అబార్షన్‌లను చట్టబద్ధం చేసే ప్రశ్నను పరిశీలించడానికి భారత ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది మరియు అవాబాయి వాడియాతో పాటు బేగం కమిటీలో పనిచేశారు మరియు 1972లో దీనికి సంబంధించిన చట్టాన్ని ప్రవేశపెట్టారు. హైదరాబాద్‌లో బేగం అనేక సాంఘిక సంక్షేమ సంస్థలతో సన్నిహితంగా ఉండేవారు. ఆమె హైదరాబాద్‌లోని ఒక ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు అధ్యక్షురాలిగా నియమితులయ్యారు మరియు రెడ్ క్రాస్, లేడీ హైదరీ క్లబ్ మరియు అంజుమాన్–ఎ–ఖవాతీన్ అనే సంస్థతో సహా అనేక ప్రభుత్వేతర సంస్థల బోర్డులలో కూడా పనిచేశారు. ముస్లిం మహిళలకు విద్యను ప్రోత్సహించడానికి ఆమె ప్రారంభించారు. 1974లో, భారత ప్రభుత్వంచే పౌర గౌరవమైన పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ప్రపంచంలో ద్వేషం, అసూయ నిర్మూలించేందుకు ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన సంఘంలో వీరు సభ్యురాలుగా కూడా పనిచేసారు. మసూమా బేగం 1990, మార్చి 2 న హైదరాబాదులో మరణించారు.

**సేనాధిపత్యం రమేష్**

# మచిలీపట్నం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కలెక్టర్ ఆకస్మిక సందర్శన

## ఈనెల 11వ తేదీన మద్యం దుకాణాలకు నిబంధనల మేరకు పటిష్టవంతంగా పాటలు నిర్వహించాలి



**మచిలీపట్నం, అక్టోబర్ 8 (ఆంధ్రప్రతిక) :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం స్థానిక మచిలీపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించి మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పరిశీలించారు.

ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలతో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందని, 11వ తేదీ ఉదయం 8 గంటల నుండి మద్యం దుకాణాలకు పాటల నిర్వహణ ప్రారంభమవుతుందని, కాబట్టి ప్రతి దరఖాస్తుదారునికి పాటలు నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. మద్యం దుకాణాలకు పాటల నిర్వహణ నిబంధనల మేరకు పటిష్టవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు. మచిలీపట్నం ఎక్సైజ్ సూపరింటెంట్ జి గంగాధర్ రావు, సహాయ ఎక్సైజ్ సూపర్నెంట్ సి భార్గవ్ తదితరులు కలెక్టర్ వెంటే ఉన్నారు.

# స్విగ్గిని ఆపేసిన హెూటల్ యాజమాన్యాలు



**తెనాలి, అక్టోబర్ 8 (ఆంధ్రప్రతిక) :** స్విగ్గి కంపెనీ అవలంభిస్తున్న హెూటల్ యాజమాన్య వ్యతిరేక విధానాలకు నిరసనగా హెూటల్ యాజమాన్యం ఆ కంపెనీ బైకాట్ చేసింది. ఆంధ్రప్రదేశ్ హెూటల్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 14వ తేదీ నుండి ఆపేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నాయని రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ కోశాధికారి ఈదర వెంకటపూర్ణ చంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విగ్గి కంపెనీ వ్యాపారస్తులతో జీరో కమిషన్ అని ప్రారంభించి ఇప్పుడు 30% కమిషన్ తీసుకోవడం కాకుండా దానిపైన జీఎస్టి వేసి వసూలు చేయడం అలాగే వ్యాపారస్తులు తెలియకుండా ఆఫర్లు ఉన్నాయని చెప్పటం ప్రమోట్ చేస్తామని యాడ్స్ అడగటం ఇలాంటి కార్యక్రమాలతో హెూటల్ యాజమాన్యాలు నష్టపోతున్నారని ఆయన అన్నారు.ఇలా వ్యాపార వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న స్విగ్గీను రాష్ట్రవ్యాప్తంగా హెూటల్ వ్యాపారాల నుండి బ్యాన్ చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.దీనికి ప్రత్యామ్నాయంగా జొమోటోను వాడుకోవాలని ఆయన తెలియజేశారు.

# హర్యానాలో గెలుపొందటంతో బీజేపీ సంబరాలు



**నూజివీడు అక్టోబర్ 8(ఆంధ్రపత్రిక ):** నూజివీడు అసెంబ్లీ రూరల్ సెగ్మెంట్ లో గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు నేతృత్వంలో మంగళవారం హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ,జమ్ము కాశ్మీర్ రాష్ట్ర ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు,

ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వై ఎస్ దొర ,మండల పార్టీ కార్యదర్శి గోగినేని సునీల్, భాగ్యనగర్ స్వయం సేవక ముఖ్యులు చెంగల్వ రమేష్, టీడీపీ నాయకులు మల్లవల్లి అజయ్, జనసేననాయకులు బొడ్డు కృష్ణ, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని కూటమి విజయాన్ని మిఠాయి లు వితరణ చేశారు.

## శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులను అనుగ్రహించిన

# బంటుమిల్లి కనకదుర్గమ్మ



**బంటుమిల్లి , అక్టోబర్ 8(ఆంధ్రపత్రిక):** కృష్ణా జిల్లా, బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరవ రోజున మంగళవారం " మహా లక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. హైదరాబాదుకు చెందిన శ్రీ వేముల కొండ వెంకట నాగార్జున , శ్రీమతి సుగుమ దంపతులు, శ్రీ గండేపల్లి రాజేందర్ శ్రీమతి గాయత్రీ దేవి దంపతులు నేటి ఉభయ దాతలు. అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కోలాసురుడు అనే రాక్షసుని సంహారానికి ఆదిశక్తి మహాలక్ష్మిగా అవతరించినది. అష్టలక్ష్మీ అనుగ్రహం లేకపోతే మనం విజయం సాధించలేము. మానవునికి తనలో వుండే అన్ని మంచి గుణాలు లక్ష్మి స్వరూపమే ! మనకు వున్న ఆస్తిని లక్ష్మి స్వరూపముగా భావిస్తారు. ఆదిలక్ష్మి, ధాన్య లక్ష్మి, ధైర్య లక్ష్మి,గజ లక్ష్మి, సంతాన లక్ష్మి, విజయ లక్ష్మి, విద్యా లక్ష్మి, ధన లక్ష్మీ, ఇవే కాక స్వరాజ్య లక్ష్మి, సౌభాగ్య అని కూడా కొన్ని సందర్భాలలో లక్ష్మీ దేవితో పోలుస్తారు. పై వాటిలో ఏ లక్ష్మీ లేకపోయినా మనుగడ పురోగతిని సాధించలేరు.అందువల్ల అష్టలక్ష్ములు అనుగ్రహం ఎల్లవేళలా మనకు వుండాలని స్త్రీ పురుష తేడా లేకుండా అందరూ పూజిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు.

# పెదకూరపాడులో గార్డియేట్స్ ఎన్నికల ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసిల్దార్ దానియేలు

## పట్టభద్రుల ఎన్నికల్లో పాత ఓటర్ లిస్ట్ ఉండదు, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి





**పెదకూరపాడు,అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చని పెదకూరపాడు తహసిల్దార్ మీసాల డేనియల్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని కచేరి సెంటర్లో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల నమోదు సెంటర్ ను తహసిల్దార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో పాత ఓటర్ లిస్ట్ ఉండదని ప్రతి ఒక్కరు నూతనంగా ఓట్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు నమోదు అవసరమైన వారు వారు ఏదైనా బీఏ,బికాం, బీఎస్సీ ,బీటెక్, ఎంబీబీఏస్ లాంటి ఏదైనా డిగ్రీ 2021 సంవత్సరానికి పూర్తి చేసిన వారు నమోదుకు అర్హులని అన్నారు. ఓటర్ నమోదుకు డిగ్రీ ప్రొవిజినల్,ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటోతో ఓటు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబ శివరావు, రాయపూడి సాంబశివరావు మాస్టారు,బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణ చంద్రరావు, అప్పుడు కర్మలో ఉన్నాడు పెదకూంపాడు మాజీ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్,వీఆర్వోలు నాయుడమ్మ,శ్రీకాంత్, కొర్రపాటి వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉద్యోగులు మన్నవ వీరయ్య,దరిశి రాంబాబు పాల్గొన్నారు.

# కంభంపాడు , పరస గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## వ్యవసాయ శాఖ అధికారిని శాంతి



**పెదకూరపాడు, అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు మండలంలోని కంభంపాడు మరియు పరస గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది.మండల వ్యవసాయ అధి కారి ఐ. శాంతి మాట్లాడుతు రైతులు ప్రత్తిలో బోరాన్ లోప సవరణకు 250 గ్రాముల బోరాక్స్ ఎకరానికి రెండుసార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని తెలియజేశారు. అలాగే ప్రత్తిలో గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరా నికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్కొక్క లిం గాకర్షక బుట్టలో 8 రెక్కల పురుగులు వరుసగా 3 రోజులు గమనించినట్లయితే ప్రొఫెనోఫాస్ 400ml /ఎకరానికి లేదా క్లోరి పైరిఫాస్ 500ml/ఎకరానికి పిచికారీ చేయాలని అన్నారు. సిహెచ్ మల్లి కార్జున రావు, వ్యవసాయాధికారి, ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్, క్రోసూరు, జీవన ఎరువుల ప్రాముఖ్యత, విచక్షణా రహితంగా పురుగుమందులు వాడకం వలన కలిగే దుష్ప్ర భావాలను రైతులకు తెలియ జేశారు. కె అంబిక, యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పశుసంవర్ధక శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాలు మరియు పశు కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి తెలియ చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.చిన్నబాబు, గ్రామ పెద్దలు అర్తి మళ్ళ వెంకటకృష్ణ రావు , అర్తిమళ్ళ వెంకటేశ్వర్లు, సరి పూడి వెంకటేశ్వర్లు, పోతుగుంట్ల వెంకట్రావు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న నాయకులను ప్రభుత్వ ఆదుకుంటుంది

## వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్



**తెనాలి, అక్టోబర్ 8(ఆంధ్రపత్రిక):** పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న నాయకులను కార్యకర్తలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదుకుంటుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. గత ప్రభుత్వం టిడిపి కార్యకర్తలను టార్గెట్ చేసుకొని అనేక ఇబ్బందులకు గురిచేసిందని అలాగే వారిపై తప్పుడు కేసులు పెట్టి మానసికంగా హింసించిందని అన్నారు. అయినప్పటికీ పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకులను కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా కేసన కోటేశ్వ రరావు,పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గా జొన్నాదుల మహేష్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వీరి నియామకానికి కృషి చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన ఆఫీసు వద్ద ఇరువురికి దుశ్యాలువలు పూలమాలలతో సన్మానం చేయడం జరిగింది. తమను కా ర్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు కోటేశ్వర రావు, మహేష్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రభు త్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేసన శంకర్రావు,కన్నెగంటి మురళీకృష్ణ,16వ వార్డ్ కౌన్సిలర్ దివి అనిత, టిడిపి టౌన్ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్,డాక్టర్ వేమూరి శేషగిరిరావు, మహేష్, నల్లపాటి రాము,రవీంద్ర ,దుర్గా, కాకుమాను ఉపేంద్ర, కుర్ర శ్రీహరి, సుమంత్, చల్లగాలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

## సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఉస్మాన్ భాష



**పెడన,అక్టోబర్ 8(ఆంధ్రపత్రిక):** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి సౌజన్యంతో పెడన షాధీఖాన లో ఉచిత కంటి వైద్య శిబిరం. నిర్వహించడం జరిగింది.200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఉస్మాన్ భాష తెలిపారు.25 మందికి ఆపరేషన్ లు అవసరమయ్యాయన్నారు.60 మందికి కళ్లజోడులు అవసరమయ్యాయన్నారు.ఈ మెగా వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి పూర్తిగా ఉచితంగా ఆపరేషన్ చేస్తారన్నారు.దసరా పండగ తర్వాత ఆశ్రమం ఆసుపత్రి వారు వారి వాహనాన్ని తీసుకునీ వస్తారు.ఆపరేషన్ అవసరం ఉన్నవారిని వారే తీసుకుని వెళ్లి , ఆపరేషన్ తర్వాత మరలా మన ప్రాంతంలో దింపడం జరుగుతుందన్నారు.అల్పాహారం,భోజనం కూడా వారే ఏర్పాటు చేస్తారన్నారు.ఆపరేషన్ అనంతరం కొద్ది మొత్తంలో నగదును బ్యాంకు అకౌంట్ లో వేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా, షాదీఖాన కమిటీ అధ్యక్షులు పాషీ, భాషా, సహాయ మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ,తాతా సాయిరాం, కుర్షీద్ బేగం, బడుగు ఉమ,అంకాల రామ కృష్ణ,సుధాబత్తుల లక్ష్మి, నూకల సత్యనారాయణ,తూము రవీంద్ర, ఆశ్రమం ఆసుపత్రి కంటి వైద్య శిబిరం కో ఆర్డినేటర్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్ కలిసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల, అక్టోబర్ 8 (ఆంధ్రప్రతిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం సోమవారం బాపట్ల జిల్లాకు విచ్చేసి పాండురంగాపురంలోని గోల్డెన్ రిసార్ట్స్ నందు బస చేసినారు. మంగళవారం పర్యటన ముగించుకొని వెళుతుండడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.పర్యటన అనంతరం గవర్నర్ నజీర్ ఆయన అధికార నివాసానికి తిరుగు ప్రయాణం అయ్యారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**పెదకూరపాడు అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** బంధుమిత్రులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామివారి దివ్యాశీస్సులు పొందిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఏడుకొండల ఆశీస్సులు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామివారిని వేడుకున్నారు నియోజకవర్గ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకములు జరగకుండా అందరూ సహాయ సహకారాలు అందుకొని అన్ని కార్యక్రమాలు విజయవంతం పోవాలని ఆ దేవుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# నూజివీడులో ముస్తాబవుతున్న మినీ దసరా





**నూజివీడు అక్టోబర్ 8(,ఆంధ్రపత్రిక ):** దసరా నవరాత్రులలో భాగంగా నూజివీడు గంగానమ్మతల్లి చెట్టు గుడి వద్ద గ్రామదేవతకు ఈనెల 10న ప్రత్యేక అలంకరణలతో విశేష పూజలు నిర్వహించనున్న భక్తులు.అనంతరం గొప్ప అన్నదానం, సాయంత్రం మేళతాళాలతో అమ్మవారి ఊరేగింపు,చిత్రవిచిత్ర వేషాలతో బేతాళ నృత్యప్రదర్శనలు,చిన్నారుల కోలాటం,మినీ దసరా వేడుకలను నిర్వహించనున్నట్లుగా తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు మలిశెట్టి బాబీ,గోపి, రావి నాగేశ్వరరావు,పామర్తి సాయి తదితరులు.ఏటా దేవీ శరన్నవరాత్రులలో రెండు రోజుల ముందు గంగానమ్మ తల్లికి అంగరంగ వైభవంగా జాతర నిర్వహించడం ఆనవాయితీ.నూజివీడు పొట్టిశ్రీరాములు సెంటర్ నుండి పెద్ద గాంధీబొమ్మ కూడలి వరకు విద్యుత్ దీప వెలుగుల నడుమ విజయదశమి సంబరాల కోలాహలంతో సందడి వాతావరణం నెలకొంది.ఇప్పటికే ఈప్రాంత వాసులు దూరప్రాంతాల నుండి నూజివీడుకు చేరుకోవడంతో పండుగ శోభతో ప్రధాన కూడళ్ళు రద్దీగా దర్శనమిస్తున్నాయి.

# నూజివీడు డిఎస్పీని కలిసిన యాదవ సంఘం నాయకులు



**నూజివీడు, అక్టోబర్ 8(ఆంధ్రపత్రిక ):** నూజివీడు డి ఎస్ పి గా కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిలాని వీర వెంకట ప్రసాద్ ని ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు చిదర బోయిన శ్రీనివాసరావు ఉక్కు సూరి గోపాలకృష్ణ ,కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి) ,గొర్ల రామారావు , చిట్టి బోయిన సాయిబాబు ,బొట్టా అజయ్ ,సప్పా రాజు , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గొర్రెలు మేకలు పెంపకందారుల సమాఖ్య అధ్యక్షుడు ఆగొల్లు కృష్ణారావు ఏలూరు కు చెందిన మీడియా ప్రతినిధి చందూ నూజివీడు యాదవ సంఘం నాయకులు దాసరి స్వామి ,తలపంటి రాజశేఖర్ ,కొలుసు శివబాబు ,వేమూరు కృష్ణ, గోళ్ల చింతయ్య ,గొరిపర్తి భాను కిరణ్ ,సూరె వెంకట్రావు ,నల్లిబోయిన కోటేశ్వరరావు తదితరులు నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లోని క్యాంప్ కార్యాలయంలో డిఎస్పీ కిలాని వీర వెంకట ప్రసాద్ ని దుశ్శాలువతో సత్కరించారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాభినందనలు తెలియజేశారు.

# పొన్నూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 160 దరఖాస్తులు



**పొన్నూరు,అక్టోబర్ 8(ఆంధ్రపత్రిక ):** పొన్నూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాల కోసం 160 దరఖాస్తులు వచ్చాయని సిఐ ఎం. రమేష్ విలేకరులకు తెలిపారు. మంగళవారం వరకు పొన్నూరు పట్టణ పరిధిలో నాలుగు దుకాణాలకు గాను 52 దరఖాస్తులు, రూరల్ పరిధిలో మూడు దుకాణాలకు 13 దరఖాస్తులు, కాకుమాను మండలంలోని రెండు దుకాణాలకు 19 దరఖాస్తులు, పెద్ద నందిపాడు మండలంలోని మూడు దుకాణాలకు 76 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. 9వ తేదీ తుది గడువుగా ఉందన్నారు. కావున ఔత్సాహికులు ఆన్లైన్ ద్వారా లేదా ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## సాల్వ్ ఫర్ టుమారో విజేతలను ప్రకటించిన

# సామ్‌సంగ్ ఇండియా




**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** సామ్‌సంగ్ తమ ప్రతిష్టాత్మక జాతీయ విద్య, ఆవిష్కరణల పోటీ అయిన 'సాల్వ్ ఫర్ టుమారో 2024' గెలుపొందిన జట్లను ప్రకటించింది. పలు విభాగాల్లో ఎకో టెక్ ఇన్నోవేటర్, మెటల్ బృందాలను విజేతలుగా సామ్‌సంగ్ ఇండియా ప్రకటించింది. అస్సాంలోని గోలాఘాట్‌కు చెందిన ఎకోటెక్ ఇన్నోవేటర్ స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్‌గా నిలవగా, కర్ణాటకలోని ఉడిపికి చెందిన 'మెటల్' యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్‌గా ప్రకటించబడింది. స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్ అయిన ఎకో టెక్ ఇన్నోవేటర్ రూ. 25 లక్షలు, యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్ అయిన మెటల్ రూ. 50 లక్షలు అందుకుంది. యూత్, స్కూల్ ట్రాక్‌లు రెండింటి నుండి రెండు జట్లు రూ. 1 లక్ష నగదు బహుమతితో గుడ్‌విల్ అవార్డును గెలుచుకున్నాయి. ఈ రెండు ట్రాక్‌ల నుండి మరో రెండు జట్లు రూ. 50,000తో సోషల్ మీడియా ఛాంపియన్ అవార్డును అందుకున్నాయి.

## తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర సదస్సు




**హైదరాబాద్,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర సదస్సులో కుమ్మర్లకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన అనంతరం ప్రసంగిస్తున్న తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య 'లీగల్ అడ్వైజర్ హైకోర్టు అడ్వకేట్ మలికంటి వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె అనిల్ కుమార్ యువత విభాగం అధ్యక్షులు కే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**గుంటూరు, అక్టోబరు 8 (ఆంధ్ర పత్రిక):** ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ రోజులలోనే మరలా ఎమ్మెల్సీ ఎన్నికలను ఎదురు కోబోతున్నాము ఒక నియంత పై ఎన్ని ఒడిదు కులని ఎదురుకొని గెలిచామో, ఇదే స్ఫూర్తిగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను గెలవాలి అన్నారు. విద్యావంతుడు గణనీయమైన రాజకీయ అనుభవం తో పాటు మాజీ మంత్రిగా పనిచేశారని తెలిపారు ఇటువంటి నాయకుడిని గెలిపించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలి పారు విజ్ఞులైన ప్రజలు మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆలపాటిని గెలి పించాలని కత్తెర సురేష్ కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ గా నమో దుకు కేవలం ఒక నెల రోజులు మాత్రమే మిగిలి ఉన్నది ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 17 నియోజకవర్గాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆలపాటి రాజేంద్ర గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా వ్యవసాయాధికారణికి వినతి పత్రం అందజేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

**మొక్కజొన్న పంట కు నష్టపరిహారం చెల్లించాలి కౌలు రైతుల సంఘం డిమాండ్**



**ఎ.కొండూరు ,అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** ఎండనక వాననక ఆరుగాలం కష్టించి పంట పండించే రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు విక్రయించి ఆర్థికంగా నష్టపరిచి మోసగించిన షాపు యజమానిపై, విత్తనాలు తయారుచేసిన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అతివృష్టి అనావృష్టి వలన చీడపీడలు సోకితే మందులు పిచికారి చేసి ఆ పంటను కాపాడుకుంటే నకిలీ విత్తనాలు విక్రయించి రైతును నిలువునా ముంచిన దళారులపై వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలంలోని ఎ.కొండూరు గ్రామానికి చెందిన రైతులు కౌలు రైతులకు తిరువూరు పట్టణానికి చెందిన గణేష్ సాయి అండ్ పెస్టిసైడ్స్ షాపు యజమాని నకిలీ మొక్కజొన్న విత్తనాలు విక్రయించారని అదేమని ప్రశ్నించగా నాకు సంబంధం లేదు కంపెనీ వారు నాకు ఇచ్చారు నేను మీకు ఇచ్చానని మీ చేతనైనపని చేసుకోమని వక్ర సమాధానం చెప్పటంపై డేవిడ్ మండిపడ్డారు. పంట వేసి 95 రోజులు దాటిన మూడు అడుగుల మేర కూడా పంట పెరగలేదని ఒక్కొక్క కాండానికి మూడు నాలుగు చిన్న చిన్న మొక్కజొన్న పిలకలు వచ్చాయని వ్యవసాయాధికారులు కూడా పంటను పరిశీలించారని ఆయన తెలిపారు.మంగళవారం విజయవాడలోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి (జె డి ఏ) నాగమణిమ్మకు రైతులతో స్వయంగా కలిసి భూమికౌలు,పంట పెట్టుబడి, పంట నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతూ మెమోరాండం సమర్పించటం జరిగిందని డేవిడ్ తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి స్పందించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు బుద్ది రమేష్ మాట్లాడుతూ జిల్లా అధికారులు స్పందించి నకిలీ విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తున్న షాపులపై నిరంతరం పర్యవేక్షణ నుంచి రైతులను దళారుల బారి నుండి కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు, పంబా గిరిబాబు,బాధిత రైతులు అక్కసాని రాఘవులు, కొండూరు సుధారాణి, అక్క సాని రంగారావు. కాళహస్తి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## 29వ డివిజన్‌లో స్పెషల్ శానిటరీ డ్రైవ్ చేపట్టిన పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు , అక్టోబర్ 8( ఆంధ్రపత్రిక ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. మంగళవారం 29వ డివిజన్ లో మీతో నేను – మీ వెంటే నేను కార్యక్రమంలో భాగంగా నల్లకుంట, భవానిపురం, ఇస్కాన్ టెంపుల్ ప్రాంతం, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో స్పెషల్ సానిటరీ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో సుమారు 40 మందికి పైగా మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి స్వయంగా డివిజన్ మొత్తం పర్యటించి, సానిటరీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా గుర్తించి, మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేసారు. ఈ సందర్భంగా డివిజన్ లో ఉన్న మురుగునీరు,పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రత పై స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు.పరిసరాలను మనం పరిశుభ్రం గా ఉంచుకున్నప్పుడే ఆహ్లాద,ఆరోగ్య కరమయిన వాతావరణం సాధ్యమన్నారు. చెత్త మరియు డ్రైనేజి పేరుకొనిపోతే అనారోగ్యం బారినపడతారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభాని, హనుమంతరావు,పిన్నబోయిన శివ,భాస్కర్,రామ్ ప్రసాద్,ఒర్సు శ్రీను, మీనాక్షి,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వంతో పని చేస్తే క్షమించను

## జిజిహెచ్ అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు , అక్టోబర్ 8( ఆంధ్రపత్రిక ):** గుంటూరు గవర్నమెంట్ హాస్పిట ల్లో నాట్కో క్యాన్సర్ సెంటర్ కొత్త బిల్డింగ్ నిర్మించడం కొరకు పాత శిథిలా వస్థలో ఉన్న బిల్డింగును కూలుస్తున్న సమయంలో శిధిలాలు పడి వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉంటే నాలుగు గంటలైనా సరియైన వైద్యం అందిం చకపోవడంపై ఎమ్మెల్యే నసీర్ వైద్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే బిల్డింగ్ కూల్చే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించని కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే నసీర్ విరుచుకుపడ్డారు. బిల్డింగ్ కూల్చే సమయంలో వర్కర్లకు తగిన జాగ్రత్తలు తీసుకొని బిల్డింగ్ కూల్చాలని కాంట్రాక్టర్ను ఎమ్మెల్యే నజీర్ ఆదేశించారు ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయిన వారిని స్వగ్రామం తీసుకు వెళ్లడానికి ఉపయోగించే మహాప్రస్థానం వాహనాలను మెయింటెన్ చేసే రిజిస్టరు అసంపూర్తిగా ఉండడంతో సంబంధిత అధికారులను సక్రమంగా పనిచేయాలి అని హెచ్చరించారు. పేదల కోసం ఏర్పాటుచేసిన ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకూడదని ఎమ్మెల్యే నసీర్ తెలియజేశారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు ..!

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం తీసుకురావాలని నిర్ణయించారని, నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థను సాగునీటి సంఘాల ద్వారా రైతుల ప్రాతినిధ్యంతో కాలువల పూడిక, మరమ్మతులు, గేట్లు, గట్ల బలోపేతం వంటి వాటికి నిర్వహణ, పర్యవేక్షణకు సాగునీటి సంఘాలు పనిచేస్తాయని, వీటికి త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఎస్ఈ పోస్టు ఖాళీగా ఉందని, భర్తీ చేయాలని కలెక్టర్ మంత్రిని కోరగా, త్వరలో అందుకు సంబంధించిన అధికారిని నియమిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఆయకట్టు, డిస్ట్రిబ్యూటరీలు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఇరిగేషన్ శాఖ ఈఈ లు పీవీ కృష్ణారావు, కొడాలి బాబు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత డిజిపి మాలకొండయ్యకు మాతృవియోగం

## ముగిసిన అంత్యక్రియలు



**గుంటూరు, అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** విశ్రాంత డిజిపి, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.మాలకొండయ్య మాతృమూర్తి, ప్రకాశం జిల్లా వాసి శ్రీమతి రుక్మిణమ్మ (92) మంగళగిరిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం పరమపదించారు. ఆమెకు కుమారుడు మాలకొండయ్య, ఓ కుమార్తె సంతానం. మంగళవారం ఉదయం గుంటూరు కొరిటెపాడు మహాప్రస్థానంలో రుక్మిణమ్మ భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిగాయి. రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు, పోలీసు శాఖ విశ్రాంత ఉన్నతాధికారులు మేకా రమేష్ కుమార్, మధుసూదనరావు, తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాలకొండయ్యను పరామర్శించారు. పలు రంగాలకు చెందిన ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పలువురు ఫోన్ ద్వారా మాలకొండయ్యను పరామర్శించారు.

# ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 31న 'ఆదిపర్వం' విడుదల



**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):**రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతా కంపై ఏఐ ఎంటర్టైన్మెంట్స్ సం యుక్తంగా నిర్మించిన "ఆదిపర్వం" చిత్రాన్ని అక్టోబర్ 31న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ మంగళవారం తెలిపారు. ఇటీవలే సెన్సార్ కార్యక్ర మాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం 1974 – 1990 మధ్య కాలంలో జరిగిన యధార్థ సంఘటనల సమాహారంగా రూపుదిద్దుకుంది. ఎర్ర గుడి నేప థ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న ప్రేమకథ ఆదిపర్వం. గ్రాఫిక్స్ ప్రధానమైన చిత్రంగా మలిచారు దర్శకుడు సంజీవ్ మేగోటి. అలాగే హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా అలాగే ఎమోషనల్ లవ్ స్టోరీగా రూపుదిద్దుకుంటున్న 'ఈ చిత్రం లో మంచులక్ష్మి ప్రసన్న ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఆదిత్య ఓం కీలకపాత్ర పోషి స్తున్నారు. ఈ నెల 8న మంచు లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రంలోని మంచు లక్ష్మి ఫస్ట్ లుక్ ని విడుదల చేసినట్లు దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి ఇదివరకు చెయ్యని పాత్రలో కొత్తగా కనిపిస్తారు. అన్వికా ఆర్ట్స్ మరియు ఏఐ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణ సంస్థల సహకారంతో తాను అనుకున్న స్థాయిలో ఒక గొప్ప చిత్రాన్ని మలిచానన్న తృప్తి మిగులుతుందని, మంచులక్ష్మి, ఆదిత్య ఓం, శివ కంఠంనేని, అలాగే మరో మంచి పాత్రలో నటించిన ఎస్తేర్ పాత్రలకు జనం నీరాజనం పడతారని వాళ్ళ పెర్ఫామెన్స్ కూడా మెమొరబుల్ గా ఉంటాయ'ని సంజీవ్ మేగోటి చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘం టా శ్రీనివాసరావు మాట్లాడుతూ "రెట్రో ఫీల్ తో ఫీల్ గుడ్ లవ్ స్టోరీ గా మొదలై కంప్లీట్ యాక్షన్ థ్రిల్లర్ గా ఆద్యంతం అలరించే చిత్రంగా రూపు దిద్దారు దర్శకులు సంజీవ్ మేగోటి అని చెప్పారు. ఫైట్స్ మరియు గ్రాఫిక్స్ చాలా ప్రశంసలందుకుంటాయని సహనిర్మాత గోరెంట శ్రావణి చెప్పారు. ఈ చిత్రంలో మంచులక్ష్మి, ఆదిత్యఓం , ఎస్తేర్ , సుహాసిని, శ్రీజిత ఘోష్, శివ కంఠంనేని, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్ , సమ్మెట గాంధీ, జెమినీ సురేష్, ఢిల్లీ రాజేశ్వరి, హ్యారీ జోష్, జబర్దస్త్ గడ్డం నవీన్, యోగి కాత్రి , మధు సంబియార్, బీఎస్.శర్మ, బృంద, స్నేహ అజిత్,అయేషా, జ్యోతి, దేవి శ్రీ ప్రభు, శ్రావణి, గూఢా రామ కృష్ణ, రాధాకృష్ణ తేలు, రవి రెడ్డి, లీలావతి, దుగ్గిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీరామ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

సాంకేతిక వర్గం : డిఓపి: ఎస్ ఎన్ హరీష్, మ్యూజిక్ : మాధవి సైబ, ఓపెన్ బనానా ప్రవీణ్, సంజీవ్, బీ. సుల్తాన్ వలి, లుబెక్ లీ, రామ్ సుధీ (సుధీంద్ర) , సాహిత్యం: సాగర నారాయణ, రాజాపురం శ్రీధర్ రెడ్డి, రాజ్ కుమార్ సిరా, ఊటుకూరు రంగారావు , ఎడిటింగ్ : పవన్ శేఖర్ పసుపులేటి , ఫైట్స్ : నటరాజ్ పి.ఆర్.ఓ : మూర్తి మల్లాల, పి.ఆర్. డిజిటల్ టీం: కడలి రాంబాబు, దయ్యాల అశోక్ కోరియోగ్రఫీ : సన్ రేస్ మాస్టర్ , ఆర్ట్ డైరెక్టర్ : కే. వీ. రమణ ప్రొడక్షన్ మేనేజర్స్: బిజువేముల రాజశేఖర్ రెడ్డి, కొల్లా గంగాధర్, కంభం ప్రకాష్ రెడ్డి.. కో డైరెక్టర్ : సిరిమల్ల అక్షయ్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఘంటా శ్రీనివాస్ రావు ,సహ నిర్మాతలు: గోరెంట శ్రావణి, రవి మొదలవలస, ప్రదీప్ కాటకూటి, రవి దశిక, శ్రీ రామ్ వేగరాజు ,నిర్మాణం: అన్వికా ఆర్ట్స్ మరియు (అమెరికా ఇండియా) ఎంటర్టైన్మెంట్స్ రచన, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : సంజీవ్ మేగోటి

## ఉచిత శిక్షణ పేరుతో ప్రైవేట్ విద్యా సంస్థకు దాసోహం..

# ఇది చట్ట విరుద్ధం

**-బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రక్షాళన పేరుతో తీసుకున్న నిర్ణ యాలను పునః సమీక్షించాలి-ప్రభుత్వ జూనియర్ కళాశాలను బలోపేతం చేయాలి:ది పెరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.**

**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ను నిర్వీర్యం చేస్తూనే ఉంది. ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఐఐటి, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణ పేరుతో టాలెంట్ టెస్ట్ పెట్టి రాష్ట్రంలో బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాల లను నిర్వహిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థకు... వారి కళాశాలలో ,వారి అధ్యాపకులతో శిక్షణ ఇప్పించే ందుకు ఇంటర్ బోర్డు నిర్ణయించడాన్ని విద్యార్థి తల్లిదండ్రులం వ్యతిరే కిస్తున్నాము .బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రక్షాళన పేరుతో చట్ట వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాన్ని పునః సమీక్షించాల ని డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వ జూనియర్ కళాశాలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు తీసుకొచ్చే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే కొత్త నిర్ణయాలను అమలు చేయాలని భావిస్తోంది. పరీక్షల విధానంతో పాటు సిలబస్ ను కూడా మార్చేందుకు మరియు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నీట్ ,ఎంసెట్ ఐఐటి వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ నిర్ణయాలను హడావుడిగా కాకుండా అనుభవజ్ఞులైన నిష్ణాతులైన అధ్యాపకులు మేధావులు విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము .ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ను నిర్వీర్యం చేస్తూనే ఉంది.. కొత్త ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయడంలో మరియు బోధన బోధనేతర సిబ్బంది ఖాళీలను చేయడంలో వసతుల కల్పనలో బోర్డు పూర్తి నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నాము.ఇంటర్ బోర్డు నియమ నిబంధనల కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కళాశాలలకు అనుబంధంగా, అనుమతులు లేకుండా కోచింగ్ కేంద్రాలు హాస్టళ్లకు ఏర్పాటు అర్హులైన బోధన బోధనేతర సిబ్బంది లేకపోయినా మౌళిక ,విద్యా వసతులు లేకపోయినా విచ్చలవిడిగా వేల ప్రైవేటు జూనియర్ కళాశాలలకు అనుమతులనిచ్చి విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేసిందని తెలియజేస్తున్నాము .జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులలో ఉత్తమమైన విద్యార్థులు ఎంపిక చేసి ఓ ప్రైవేటు విద్యా సంస్థ ద్వారా నీట్, ఐఐటి ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ప్రైవేటు విద్యాసంస్థ ప్రాంగణంలో ఇప్పిచ్చేందుకు మరియు పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ప్రయాణ ఖర్చులు భోజన ఖర్చులు వారే భరించాలనే నిర్ణయం చట్ట విరుద్ధమని ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్ చేస్తున్నాము .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు బోర్డు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఓ ప్రైవేటు విద్యా సంస్థకు సంబంధించిన వీరు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లివెలుతురు లేని మురికి కూపాలలో తరగతి గదులు లైబ్రరీ సైన్స్ ల్యాబ్ క్రీడా మైదానాలు లేకుండానే కళాశాలలు నడుపుతూ,తమ వ్యాపారం కోసం సైన్స్ ఆర్ట్స్ తరగతి గదులు అడ్మిషన్లు నిర్వహించాల్సి ఉంటే ఏదో ఒక సైన్స్ సంబంధించి మాత్రమే. అది ఎంపీసీ లేదా బైపిసి మాత్రమే అడ్మిషన్లు నిర్వహించే సంస్థ ఇది.తమ జూనియర్ కళాశాలలకు అనుబంధంగా అక్రమంగా కోచింగ్ సెంటర్ లు నడుపుతున్న, బోర్డు, ప్రభుత్వ అనుమంతులు లేకుండా హాస్టళ్లను నిర్వహిస్తున్న ఈ సంస్థ ఎవరికి ఆదర్శం. వీరి కళాశాలలో ఇంటర్మీడియట్ మరియు నీట్, ఎంసెట్, ఐఐటి వంటి పోటీ పరీక్షల ఉచిత శిక్షణ ఇప్పిస్తామడం సరైన నిర్ణయం కాదని మా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాము .విద్యార్థి తల్లిదండ్రులంగా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి మా విజ్ఞప్తి

..1) ఇంటర్మీడియట్ బోర్డు ప్రక్షాళనకు నిష్ణాతులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులు మేధావులు విద్యార్థి తల్లిదండ్రులతో సమావేశమై నిర్ణయాలు తీసుకోవాలి. 2)ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లు పొందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ నీట్ ఐఐటి ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ఉచిత శిక్షణ ఇప్పించేందుకు నిర్ణయించిన ఆ ప్రైవేటు విద్యాసంస్థకు ఉన్న అర్హత ఏమిటి మరియు ఆ విద్యాసంస్థ ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా బోధన బోధనేతర సిబ్బంది విద్య, మౌళిక వసతులు కల్పన తదితర అంశాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము .3) మన రాష్ట్రం లో ప్రయోగాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ లో భాగంగా ప్రతి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చదివే విద్యార్థుల లో ఉత్తమ విద్యార్థు లను ఎంపిక చేయాలి. విద్యార్థు లకు విద్యార్థినిలకు వేరువేరుగా ఉచిత హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించాలి. వారికి నీట్ ఎంసెట్ జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించాలి.

ప్రభుత్వ అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసి వారిని శిక్షకులుగా నియమించాలి. మరియు ఈ రంగంలో అర్హులైన అనుభవజ్ఞులైన వారిని ప్రత్యేకంగా నియమించాలి.4) మన రాష్ట్రంలో పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న 246 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది 5 వేల పై చిలుకు పోస్టులను వెంటనే రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలి.5) పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఇంటర్ విద్య అందుబాటులో తెచ్చేందుకు కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలి.6) జాతీయ విద్యా విధానంలో భాగంగా మన రాష్ట్రంలో6వ తరగతి నుండి 12వ తరగతి వరకు తెలంగాణ, తమిళనాడు మరియు దేశంలోని ఇతర రాష్ట్రాల తరహాలో ఒకే ప్రాంగణంలో విద్య పొందే విధంగా చర్యలు తీసుకోవాలి.

## 48 ఎంపీ సోనీ ఏఐ కెమెరాతో టెక్నో పాప్ 9




**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** సరికొత్త కూల్, కలర్‌ఫుల్ పాప్ 9 5జిని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు టెక్నో వెల్లడించింది. జెన్ ఆల్ఫా, కళాశాల విద్యార్థులు, ట్రెండ్‌సెట్టర్‌ల కోసం రూపొందించబడిన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరికీ 5జిని అందుబాటులో ఉంచుతుంది. మిడ్‌నైట్ షాడో, అజూర్ స్కై, అరోరా క్లౌడ్ వంటి కళ్లు చెదిరే రంగుల్లో ఈ ఫోన్ అందుబాటులో ఉంది.

ఈ విభాగంలో మొదటిసారిగా 48 మెగా పిక్సెల్ సోనీ ఏఐ కెమెరా, విభాగంలో మొదటి 5జిని ఎన్.ఎఫ్.సి.తో పాటు నాలుగు సంవత్సరాలకు పైగా లాగ్ ఫ్రీ అనుభవాన్ని కలిగి ఉన్న పాప్ 9 5జి కేవలం రూ. 8,499 ప్రారంభ ధర నుండి లభ్యమవుతుంది.

# జిల్లాలో నూతనంగా నిర్మించే నాలుగు వరుసల బై పాస్ రహదారి వల్ల ప్రజలకి ఇబ్బంది లేకుండా చూడండి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ






**మచిలీపట్నం, అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో నూతనంగా నిర్మించనున్న 4 వరుసల తూర్పు బైపాస్ రహదారి వలన ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో మీకోసం సమావేశ మందిరంలో భారత జాతీయ రహదారుల అధికార సంస్థ (ఎన్ హెచ్ ఎ ఐ)ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో చైతన్య ప్రాజెక్ట్ కన్సల్టెంట్ మురళి నూతనంగా నిర్మించనున్న తూర్పు బైపాస్ రహదారి సమగ్ర ప్రాజెక్టు నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాటాదారులకు వివరించారు.తొలుత ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడ నగరంలో రాకపోకల రద్దీ రానురాను పెరుగుతున్న దృష్ట్యా ఆ పరిస్థితులను నివారించడానికి కొత్తగా 4 వరుసల తూర్పు బైపాస్ గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రూపకల్పన జరిగిందన్నారు.ఈ రహదారి నిర్మాణానికి 2024-25 వార్షిక ప్రణాళికలో 2,716 కోట్ల రూపాయలను హైవే పనుల కింద కేటాయించడం జరిగిందన్నారు.

వచ్చే సంవత్సరం మార్చిలోగా భూసేకరణ పూర్తి చేసుకుని టెండర్లు పనులు పూర్తిచేసుకుని రహదారి నిర్మాణం పనులు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు.కన్సల్టెంట్ మురళి మాట్లాడుతూ బైపాస్ రహదారి నిర్మాణానికి మూడు ప్రతిపాదనలు సిద్ధం చేశామని అందులో రెండవ ప్రతిపాదన అన్ని విధాల అనుకూలంగా ఉందన్నారు. ఆ ప్రతిపాదన ప్రకారం రహదారి నిర్మాణం వలన విమానాశ్రయానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, మచిలీపట్నం ఓడరేవుకు దగ్గరగా అనుసంధానమై ఉంటుందని, అలైన్మెంట్ దారిలో వచ్చే భూములు తక్కువ ధరకే భూసేకరణకు లభిస్తాయని, 8 పెద్ద వంతెనలు నిర్మించాల్సి ఉంటుందని, అందులో కృష్ణా నది దాటేందుకు 3.35 కిలోమీటర్ల పెద్ద వంతెన నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఈ రహదారి మార్గంలో అటవీ భూములు గానీ, సెల్ టవర్లు గాని,స్మశానవాటికలు గాని, మసీదులు గాని, కుంటలు గానీ లేవని కేవలం పంట పొలాలు మాత్రమే వస్తాయన్నారు. రహదారి నిర్మాణానికి 291 ఎకరాలు భూసేకరణ కింద తీసుకోవలసి ఉంటుందన్నారు.

ఈ రహదారి ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామం నుండి మొదలై, గన్నవరం, కంకిపాడు, పెనమలూరు మండలంలోని గోసాల, వణుకూరు గ్రామాల మీదుగా గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల మండలంలో ప్రవేశించి మంగళగిరి మండలంలోని చిన్నకాకాని వద్ద విజయవాడ పశ్చిమ బైపాస్ లో కలుసుకుంటుందన్నారు. ఈ రహదారి ప్రతిపాదనలను న్యూఢిల్లీలోని రహదారులు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు ఆమోదం కోసం పంపడం జరుగుతుందన్నారు.ఈ రహదారి నిర్మాణానికి తాత్కాలిక అంచనాల ప్రకారం భూసేకరణ ఇతరత్రా కలుపుకొని 4596.29 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని కన్సల్టెంట్ వివరించారు. ఈ సమావేశంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, గుడివాడ ఉయ్యూరు ఆర్డీఓలు బాలసుబ్రమణ్యం, డి సంపత్, షారూన్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, సర్వే భూ రికార్డుల ఏడి జోషిలా,సిపిడిసిఎల్ ఎస్.ఈ. సత్యానందం తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగం యస్. ఆర్. శంకరన్ అడుగుజాడల్లో నడవాలి

## డాక్టర్ పివి రమేష్ విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ




**గుంటూరు,అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ యంత్రాంగం నిస్వార్ధంగా, నిజాయితీగా, పేదల పక్షపాతిగా కృషి చేసిన ప్రజల అధికారిగా మన్నలను పొందిన కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ అడుగుజాడల్లో నడవాలని విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పివి రమేష్ పేర్కొన్నారు.ఈనెల 7వ తేదీ రాత్రి గుంటూరులోని జన చైతన్య వేదిక హాల్లో జరిగిన కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ 14 వ వర్ధంతి సభకు డాక్టర్ పివి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ పివి రమేష్ ప్రసంగిస్తూ ఎస్ఆర్ శంకరన్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయక మన్నారు ఆంధ్రప్రదేశ్ లో దళితులు,గిరిజనులు,పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అన్నారు. దేశవ్యాప్తంగా ఆహార హక్కు చట్టం అమలు, వెట్టిచాకిరి నిర్మూలన చట్టం, జోగిని వ్యవస్థ నిర్మూలన, బొగ్గు గనుల జాతీయకరణ, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం,పేదలకు అసైన్డ్ భూముల కేటాయి ంపు, దళితులు గిరిజనులకు ఉప ప్రణాళిక అమలు,హాస్టల్స్ ఏర్పాటు, గిరిజన ప్రాంతాలలో ఐటీడీఏ ఏర్పాటు లలో ఎస్ఆర్ శంకరన్ కృషి అద్వితీయమన్నారు. ప్రభుత్వం పేదలకు అందించిన అసైన్డ్ భూములను అమ్ముకోరాదని వారి వారసులు అనుభవించుకునే హక్కు మాత్రమే ఉండాలని ఎస్ఆర్ శంకరన్ హక్కు కల్పించి వారికి భద్రతను అందిస్తే వైకాపా ప్రభుత్వం అసైన్డ్ భూములను అమ్ముకునే విధంగా చట్టం చేయడం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ ఎస్ఆర్ శంకరన్ జీవించినంత కాలం బడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన ధన్యజీవి అన్నారు. భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ అవార్డును తిరస్కరించినారని గుర్తు చేశారు. పౌర స్పందన కమిటీని ఏర్పాటు చేసి మావోయిస్టులకు ప్రభుత్వానికి మధ్య చర్చలకు అవకాశం కల్పించినారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూస్కాంస్కరణల అమలులో క్రియాశీలక పాత్ర పోషించినారన్నారు. తనకు లభించిన వేతనము మరియు పెన్షన్లు అత్యధిక భాగం పేద విద్యార్థుల విద్య కోసం కేటాయించిన మహనీయుడని తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఎస్. ఆర్ శంకరన్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో సంపూర్ణ అక్షరాస్యత ఉద్య మం,మధ్య వ్యతిరేక ఉద్యమంలో కృషి చేసినామని గుర్తు చేసుకున్నారు.తమిళ బ్రాహ్మణ కుటు ంబం లో జన్మించిన ఎస్ ఆర్ శంకరన్ ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ నిరుపేదల పాలన ప్రజాపాలన గా భావించి కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ ఆర్ శంకరన్ చేసిన త్యాగాలను, నిస్వార్ధ సేవలను గుర్తించి నూతనప్రభుత్వ పథకానికి, రాజధాని లో నిర్మించే నూతన ప్రభుత్వ భవనానికి ఎస్ ఆర్ శంకరన్ పేరు పెట్టాలని, రాజధాని లో ఎస్ ఆర్ శంకరన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ ఆర్ శంకరన్ జీవితాన్ని రోల్ మోడల్ గా భావించి పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వ యంత్రాంగం పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పి. రామచంద్రరాజు, ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ మానవతా చైర్మన్ పావులూరి రమేష్,జనవిజ్ఞాన వేదిక నేత ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ఎంపీడీవో జ్యోతిర్మయి



**సంతమాగులూరు, అక్టోబర్ 8 ( ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు మరియు ప్రతి గ్రామం నుండి ఇద్దరు వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణ తరగతులను మండల ఎంపీడీవో జ్యోతిర్మయి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు కొణి దెల పవన్ కళ్యాణ్ ఆడియో కాన్ఫరెన్స్ ఆదేశముల మేరకు అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలంలో 23 ఆగస్టు 2024 నాడు నిర్వహించి తీర్మానం చేసిన గ్రామసభల పనులను ఈనెల 14 నుండి 20వ తారీకు వరకు పల్లె పండుగ పేరిట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఎంపీడీవో జ్యోతిర్మయి తెలియజేశారు.

# జగన్‌పై మండిపడ్డ బుద్దా వెంకన్న



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 8, (ఆంధ్రపత్రిక) :** మాజీ సీఎం జగన్ పై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతు సీఎం చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్ కువిమర్శలు చేస్తున్నారని విమర్శించారు. వరదల సమయంలో చంద్రబాబు ప్రజలను ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని, ఇంటింటికీ ఆహారం, మంచి నీరు, అందించారన్నారు. ఇటువంటి వాటిని చూసి వైసిపి నేతలు భరించ లేక పోతున్నారని, వరదలను అడ్డం పెట్టుకుని దోపిడీ చేశారని అనడానికి సిగ్గు ఉండాలని మండిపడ్డారు. అబద్దాలు ప్రచారం చేసే అడ్రెస్ లేకుండా పోయారని, మళ్లీ చేస్తే...వైసిపి భూస్థాపితం కావడం ఖాయమని వెంకన్న హెచ్చరించారు. కోటి రూపాయలు ప్రకటించిన జగన్ ఎవరికి ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనే మీ కుట్రలను తిప్పి కొడతామని అన్నారు. జగన్‌ను 151 స్థానాల నుంచి 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారని, ఇలాంటి కుట్రలు చేస్తే ఒక్క స్థానం కూడా ఉండదని అన్నారు. కుట్ర, కుళ్లు రాజకీయాలు మానుకుని ప్రజలకు సేవచేయడం నేర్చుకోవాలని హితవు పలికారు.

# శ్రీ గంగ దుర్గ మారమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు

## దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా చేతుల మీదుగా వందలాది మందికి అన్న ప్రసాదం



**విజయవాడ పశ్చిమ,అక్టోబర్ 8, (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిట్టినగర్ కుండల మార్కెట్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారమ్మ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మంగళవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

నిత్యం జరిగేలా సామూహిక కుంకుమార్చనలో వందలాది మంది ముత్తైదువులు పాల్గొన్నారు. దసరా ఉత్సవాల్లో ఆరోరోజుఆలయ ఉపాసకురాలు తమ్మినర వీనా ఆధ్వర్యంలో జరుగుతున్నఈ వేడుకల్లో భాగంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలకు ఎం తో ఇష్టమైన దసరా ఉత్సవాలలో మంగళవారం ఉదయం వందలాది మంది ముత్తైదువులకు ఈ సామూహిక కుంకు మార్చనలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిచేతులు మీదుగా పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా చేతు లు మీదుగాఅన్నదానం ప్రారంభి ంచగా వందలాది మంది అమ్మవారి అన్న ప్రసాదాలు ఆరగించారు. ఆమె భక్తులను ఆశీర్వదించారు.

# పచ్చటి పంట పొలాలను నాశనం చేసే రొయ్యల సాగు మా గ్రామంలో వద్దు

## కొర్లపాడు రైతుల ఆందోళన...





**బంటుమిల్లి ,అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల పరిధిలోని కొర్లపాడు గ్రామంలో పచ్చని పంట పొలాల మధ్య రొయ్యల సాగు చేయడం వల్ల మా పంట పొలాలని సౌడు భారీ దిగుబడి తగ్గిపోతుంది అంటూ గ్రామస్తులు నిరసన తెలియ జేశారు. ఊరి మధ్యలో రొయ్యలు సాగు చేస్తూ భూమిలో నుంచి బోర్లు వేస్తూ ఉప్పునీటిని బయటకు తీసి చెరువులలోకి వదలడం వల్ల మంచినీటి బావులు మంచినీటి చెరువులు ఉప్పు జలాలుగా మారుతున్నాయి అంటూ గ్రామస్తులు నిరసన తెలియజేశారు. రొయ్యలు చెరువులో నుంచి వదిలిన వ్యర్థాలు పంచాయతీ చెరువులో చేరడం వల్ల పశువులు నీరు త్రాగడానికి కూడా పనికి రాకుండా పోతున్నాయి. ఉప్పునీటి రొయ్యల సాగు చేయడం వల్ల మంచినీళ్ల బావులు తాగడానికి ఉపయోగపడటం లేదు. కనీసం పంచాయితీ పంపుల్లో అయిన మంచినీళ్లు తాగడానికి ఉపయోగించుకుందాం అంటే ఆ టాపుల్లో కూడా నీరు రావడంలేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో నీటి సమస్య గురించి రొయ్యల సాగు చేసే యజమానులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా తాము నుండి ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కొర్లపాడు గ్రామానికి ఉన్న మంచినీటి సమస్యలను తీర్చండి, అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మిరపలో జిగురు అట్టలు పెట్టుకోవాలి : ఉద్యాన అధికారిని దీప్తి




**అద్దంకి/కొరిశపాడు, అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక ):** మిరప లో జిగురు అట్టలు పెట్టుకోవాలని ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి సూచించారు. వెంపరాల మరియు చక్రాయపాలెం లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ మిరపలో రసం పీల్చు పురుగుల నివారణకొరకు పసుపుఅట్టలు ఎకరాకు 20 చొప్పున పెట్టుకోవాలని ఇది తెల్ల దోమ ను ఆకర్శిస్తుందని,బులుగు అట్టలు తామర పురుగులను ఆకర్షిస్తాయి అని తెలిపారు.బిందు మరియు తుంపర సేద్య పరికరాలు కు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమం లో మండల వ్యవ సాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీ 100 శాతం పూర్తి చేసినట్లు తెలి పారు. 9 వ తేదీ నుండి అన్ని రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు జాబితాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.రైతులు తమ వివరాలు సరి చూసుకోవాలని సూచించారు.

# చీరాల అర్ డీ ఓ దేవరకొండ అఖిలకు సన్మానం



**చీరాల, అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక ):** చీరాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవర కొండ అఖిల ను మర్యాద పూర్వకంగా కలసిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శం కర్ ప్రసాద్. ఈ సందర్భంగా శాలువా వేసి పుష్ప గుచ్చా ంతో సన్మానించడం జరిగింది. యువ డైనమిక్, ఆఫీసర్, మాకు ఆర్ డి ఓ గా రావటం మా గిరిజనులకు అదృష్టం అన్నారు. చీరాల రోశయ్య యానాది కాలనీలు, ఇతర యానాది కాలనీ వాసులకు ఆధార్, రేషన్ కార్డులు ఇప్పటికి లేవు. యానాది, గిరిజన కాలనీలను పర్యటించి, యానాది కాలనీ లో నివసిస్తున్న యానాదుల సమస్యలు ముఖ్యంగా ఆధార్, రేషన్ కార్డ్, ఇల్లు, ఇళ్ల స్థలాలు, పాత ఇల్లు పాడైపో యి ఇల్లు కురుస్తున్నాయి.

అదే విధంగా వారు టీడీపీ గవర్న మెంట్ లో సిఎం చంద్రబాబు హయాంలో వారికి ఇళ్ల స్థలాలు, ఇప్పించి, గవర్నమెంట్ ద్వారా ఇల్లు కట్టించి ఇప్పించాలని కోరారు. బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్, చీరాల ఎమ్మెల్యే, ఎమ్ ఎమ్ కొండయ్య , బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి కృష్ణ యానాదుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారు. మీ వంతుగా యానాదులకు ఆధార్, రేషన్ కార్డులు, ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించి సహాయం చేయాలని కోరారు. యానాది ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి, యానాదులకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# శ్రీసంతోషిమాత దేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 8, (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగు తున్న దసరా మహోత్సవంలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ సంతోషిమాత దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ సంతోషిమాత దేవి అలంకారంతో దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహా లక్ష్మీ అమ్మ వార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగి పిల్లి అప్పా రావు, కార్య దర్శి మరుపిళ్ల హను మంతరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్య నారాయణ మాట్లాడుతూ దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం వేలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పా రు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు.

సాంస్కృతి క కార్యక్ర మాల్లో పాల్గొన్న వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసి కంటే శ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హను మంతరావు, ఈది ఎల్లా రాజా రావు, పిల్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు పోతిన వెంకట ధర్మారావు, గూడేల రామకృష్ణ, కామందుల నరసింహారావు, తమ్మిన సూర్యకుమారి, పసుకు రమ ,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గగుడిలో దసరా ఉత్సవాల నిర్వహణలో కూటమి ప్రభుత్వం ఘోరం వైఫల్యం

## దుర్గగుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు ఘాటు విమర్శలు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 8, (ఆంధ్రపత్రిక) :** దుర్గ గుడిలో దసరా ఉత్సవాల నిర్వహణలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని దుర్గ గుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు ఘాటుగా విమర్శించారు. మంగళవారం చిట్టినగర్ కే ఎల్ పార్క్ వద్ద ఉన్న తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. దుర్గగుడి ఉత్సవాలను అడ్డం పెట్టుకుని కూటమి నాయకులు దోపిడికి పాల్పడుతున్నారని, జీరో టిక్కెట్ విధానంతో భక్తులను దోచుకుంటూ అమ్మవారి ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శించారు. దుర్గగుడిలో భక్తులకు తగిన సౌకర్యాలను కలుగ జేయడంలో దుర్గగుడి ఈవో ,అధికారులు విఫలమయ్యారని రాంబాబు విమర్శించారు. దుర్గగుడి విష యంలో ప్రస్తుత పాలక వర్గం చైర్మన్ అయిన తనకు ఏమాత్రం సరైన రీతిలో గౌరవం ఇవ్వలేదని, తనకు ఆహ్వాన పత్రికను కూడా తన పేరు లేకుండా చిన్న స్థాయి ఉద్యోగితో పంపించారని చెప్పారు. ఇటువంటి అనైతిక చర్యలకు కూటమి ప్రభుత్వం పాల్పడటం హేయమని అన్నారు. తమ పాలకు మండలికి ఫిబ్రవరి 6 2025 వరకు పదవీకాల సమయం ఉందన్నారు. దుర్గగుడిలో దసరా ఉత్సవాల శోభ ఏ మాత్రం కనిపించడం లేదని, భక్తులను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారని కర్నాటి రాంబాబు విమర్శించారు . దసరా ఉత్సవాల్లో 500, 300 రూపాయల టికెట్లు కొన్న భక్తులను పట్టించుకోకుండా తమకు ఇష్టం వచ్చిన వారిని దర్శనాలకు అనుమతించడం ఏం న్యాయమని ప్రశ్నించారు. దుర్గగుడికి పాలకమండలి ఉన్నా వారిని కనీసం సమావేశాలకు పిలవకుండా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఉత్సవకమిటీ సభ్యులు కేవలం తమ వారికి దర్శనాలను చేయించ డానికి పరిమితం అవుతున్నారని, వారు భక్తులకు ఏమాత్రం సేవ చేయడం లేదని విమర్శించారు. దుర్గగుడిని అభివృద్ధి చేయాలనే తపనతో తమ పాలకవర్గం అనేక ప్రణాళికలు వేసిందని, అయితే వాటిని ప్రస్తుత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో దసరా ఉత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యాలను, అమ్మవారి దర్శనాలను సులువుగా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం అటువంటి చర్యలకు అధికా రులు, కూటమి నాయకులు మంగళం పాడారని విమర్శించారు. ఉత్సవాలకు 15 కోట్ల రూపాయలు కేటాయించారని , దాంట్లో భారీ అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. సమావేశంలో దుర్గగుడి పాలక మండలి సభ్యులు నంబూరి రవి, అమ్మవారి భక్తులు కేసరి కృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు.

# కురిచేడు మండలంలో పొలం పిలుస్తుంది



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 8, (ఆంధ్రపత్రిక) :** పడమర గంగవరం (వెస్ట్ గంగవరం )రైతు సేవా కేం ద్రం పరిధిలోని పడ మర గంగవరం మరియు అల వలపాడు గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్య క్రమం ను మండల వ్యవ సాయాధికారి, కురిచేడు మధుబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులు పొలాలు పరిశీలించి,తదుపరి గ్రామ సభను నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించిన పురుగులు, మరియు తెగుళ్ల నివారణకు సంబందించిన సమాచారం ను రైతులకు తెలియచేయడం జరిగింది. మండల వ్యవ సాయధికారి,కురిచేడు వారు మాట్లాడుతూ కంది, పోగాకు మరియు ప్రత్తి పంటలలో ప్రస్తుతం చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతులు తెలియచేయటం జరిగింది మరియు బిందు సేద్యం ( డ్రిప్) మరియు తుంపర సేద్యం ( స్ప్రింక్లర్స్ ) ప్రభుత్వ రాయ తీలను గ్రామ రైతులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకట రామాంజనేయులు (VAA, పొట్లపాడు ), ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేవదాయ శాఖ మంత్రి ఆనంకు అభినందనలు



**గుంటూరు , అక్టోబర్ 8( ఆంధ్రపత్రిక ):** ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వ రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ని కూటమి నాయకులు మంగళవారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలియచేసారు, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి, టీడీపీ నాయకులు ఈరంటి వరప్రసాద్ (బస్ బాబు) మంత్రి కి అభినందనలు తెలియచేసారు, ధూప దీప నైవేద్య పథకం కి ఇస్తున్న పారితోషికం ను 5000/- నుండి 10000/- కు, కనీస వేతనం 10,000/- నుండి 15,000/-పెంచుతూ, వేదం పూర్తి చేసుకున్న ఎటువంటి ఆదాయం లేని వేదపండితులకు 3,000/- నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు మంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో కమిషనర్ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి అర్చక సమస్యల పై అర్చక జేఏసీ ప్రతినిధులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అర్చకుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపినట్లు నాయకులు తెలియచేసారు.

## సిరి సంపదలకు ప్రతీక అమ్మవారు

### విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్

### వర్సిటీలో వైభవంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు





**గుంటూరు, అక్టోబర్ 8( ఆంధ్రపత్రిక ):** సిరి సంపదలకు ప్రతీక అమ్మ వారు అని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం నవరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజున యూనివర్సిటీలో అమ్మవారిని మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించారు. కార్యక్రమానికి విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ నవరాత్రుల్లో ఆరో రోజు చాలా విశేషమైనదన్నారు. మహాలక్ష్మి దేవి అమ్మవారిని సిరి సంపదలు, శుభకార్యాలకు ప్రతీకగా పూజిస్తారని పేర్కొన్నారు. మహాలక్ష్మి దేవిని కేవలం ధన సమృద్ధి మాత్రమే కాకుండా ఆరోగ్యం, సంతోషం, శాం తి మరియు జ్ఞానం ప్రసాదించే దైవంగా కూడా భావిస్తారన్నారు. విద్యార్థులు మహాలక్ష్మి స్తోత్రాలు, లక్ష్మీ అష్టకం లాంటి భక్తి గీతాలను పఠించడం ద్వారా జీవితంలో ఆధ్యాత్మిక మరియు భౌతిక ఆనందాన్ని పొందవచ్చునన్నారు. ఆద్యలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతోషలక్ష్మి, వీరలక్ష్మి, విద్యాలక్ష్మి, విజయలక్ష్మి ఇలా 8 రూపాలలో అమ్మవారు దర్శనమిస్తారని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. నవరాత్రి అంటే కేవలం తొమ్మిది రోజులు చేసుకునే ఉత్సవం కాదని ... స్త్రీ తత్వం తాలూకు మూడు పరిమాణాలైన దుర్గ, లక్ష్మి, సరస్వతిగా కొలిచే ఉత్సవ మన్నారు. అమ్మవారిలోని ధైర్యసాహసాలను మహిళాలోకం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతిలు పీసీఓడీ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి

### యుక్త వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలి

### నారీస్ హెల్త్ కేర్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా



**గుంటూరు , అక్టోబర్ 8( ఆంధ్రపత్రిక ):** కుటుంబ బాధ్యతలతో తన ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం మంచిది కాదని, మీరు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబానికి ఏదైనా చేయగలరని హెూప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్, యువ నారీస్ హెల్త్ కేర్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా మహిళలకు తెలియజేశారు. బైబిల్ మిషన్ స్త్రీల సభలు గత మూడు రోజులుగా పెదకాకానిలో ఉన్న కాకాని స్వస్తిశాల నందు జరుగుచున్నాయి. ఈ సందర్భంగా హెూప్ విన్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానాల ఆధ్వర్యంలో ' స్త్రీలలో సంతానలేమి సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ షమ సుల్తానా మాట్లాడుతూ సంతానలేమి సమస్యలతో నేడు ఎక్కువమంది మహిళలు బాధపడుతున్నట్టు తెలిపారు. సంతానలేమి సమస్యలు వచ్చిన తర్వాత కంటే సమస్యలు రాకముందే అవగాహన పెంచుకుంటే సమస్యలు దరి చేరవని అన్నారు. ఒక స్త్రీ సంపూర్ణ మాతృత్వాన్ని పొందకపోతే ఆ బాధ వర్ణనాతీతమని అన్నారు. ఈ నేపథ్యంలో స్త్రీ సంబంధమైన సమస్యలపై అవగాహన పెంచుకోవడం అన్నది నేడు అత్యంత ఆవశ్యకమన్నారు. సంతానలేమి సమస్యకు అండాశయంలో నీటి బుడగలు కూడా ఒక ప్రధాన కారణమని అన్నారు. అండాశయంలో నీటి బుడగలు సమస్య వల్ల అండాశయంలో అండం రిలీజ్ కావడం జరగదని, దీంతో సంతానలేమి సమస్య ఏర్పడుతుందని ఆమె వెల్లడించారు.

ఒక మహిళ తన కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉంటూ తన ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం జరుగుతుందని, దీంతో ఆ మహిళ అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టుందని ఆవేదన వ్యక్తం చేశారు.మీరు ఆరోగ్యంగా ఉంటేనే మీ పిల్లలను ఆరోగ్యవంతులుగా చేయగలుగు తారని అన్నారు. గర్భిణీ స్త్రీగా ఉన్నప్పుడే మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వడం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బిషప్ శామ్యూల్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ జాన్ మరియు రీనా శామ్యూల్, వ్యవస్థాపక అధ్యక్షులు ప్రమీల సెల్వరాజ్, పాస్టర్లు, బోర్డు మెంబర్స్, సంఘ సభ్యులు, వేల మంది మహిళలు, హెూప్ విన్ హాస్పిటల్స్ డాక్టర్స్, మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ అభివృద్ధి ఎంతో ప్రయోజన కరం



**బాపట్ల, అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక) :** స్వర్ణాంధ్ర 2,047 విజన్ అభివృద్ధి రాబోయే పౌరులకు ఎంతో ప్రయోజనంగా మారనుందని రాష్ట్ర ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర 2,047 జిల్లా స్థాయి అవగాహన సదస్సు మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను నిలపడానికి కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళుతుందని రాష్ట్ర మంత్రి రవికుమార్ చెప్పారు. అధికారులు బాధ్యతతో శ్రమిస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలమన్నారు. మన దేశంలో అధికంగా ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటేనే అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రాబోయే పౌరులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. బకింగ్ హామ్ కెనాల్ అభివృద్ధి చేసుకోగలిగితే ఓట్ల ద్వారా రవాణా పెరుగుతుంది ఆదాయ వనరుగా మారుతుందన్నారు. తద్వారా కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చన్నారు. 13వ శతాబ్దం నాటి మోటుపల్లి ఓడరేవును పునఃనిర్మించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రతి గ్రామానికి తాగునీరు అందాలి, మరుగుదొడ్లు ఉంటేనే స్వచ్ఛత అమలవుతుందని సూచించారు. విద్యతోనే ప్రజలలో అంతరాల అడ్డు నూరు శాతం తొలగిపోతుందన్నారు. విద్యా రంగంలో పాఠ్యాంశాలు మారా లి, అభివృద్ధికి తగినట్టుగా విద్యా విధానంలో మార్పులు జరగాలని కోరారు. ప్రపంచీకరణ వ్యవస్థతో పోటీపడేలా యువత అభివృద్ధి జరగాలంటే విద్యా రంగం సంస్కృతి మారాలని చెప్పారు. బాపట్ల జిల్లాలో వ్యవసాయ, ఆక్వా రంగాలలో ఉత్పత్తులు గణనీయంగా పెరిగేలా ప్రణాళికలు రచించడం అభినందనీయమని మంత్రి రవికుమార్ చెప్పారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో చివరిలో ఉన్న ప్రతి ఎకరాకు నేరు అందిస్తే ఉత్పత్తులు మరింత పెరుగుతాయన్నారు. సాంకేతిక ఆధునీకరణలను వ్యవ సాయ రంగంలోకి తెస్తే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. పరిశ్రమలు ఏర్ప డితే ఉద్యోగ సమస్య తీరుతుందని, ఉపాధి, ఆదాయ వనరులు పెరుగు తాయన్నారు. బీచ్ ల వద్ద సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. దీంతో వారానికి 2000 నుంచి 10000 మంది పర్యాటకులు వస్తారన్నారు. గుంటూరు ఛానల్ విస్త రణ చేపట్టాలన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజల జీవనం మెరుగుపడాలని సూచిం చారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అన్ని రం గాలలో అభివృద్ధి జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించడం అభి నందనీయం అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకా రంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత ముందుకు వెళ్లడా నికి చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పు దిశగా అందరూ ముందుకు సాగాలని, యంత్రంగం తమ వంతు సహాయ సహకార అందించాలన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి జరిగితే జిల్లా, రాష్ట్రం, దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర దిశగా బృహత్తరమైన ప్రణాళిక, మంచి ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి సీఎం తీసుకువెళ్తున్నారని వివ రించారు. అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అభి వర్ణించారు. ప్రజలకు మెరుగైన జీవనం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. వికసిత భారత్ 2047 దిశగా అందరూ అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వర్ణాంధ్ర లక్ష్యం, విజన్ బాపట్ల దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. ప్రజల తలసరి ఆదాయం రూ.1.84 లక్షలు ఉండగా, రూ.15 లక్షలకు పెరగాలని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి మోదీ మిషన్ మోడ్ లో పనిచే స్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. బాపట్ల జిల్లాలో వ్యవ సాయ రంగానికి రూ.19,260 కోట్లు వార్షిక ఆదాయం వస్తుందని, పరిశ్ర మల ద్వారా రూ.5,526 కోట్లు ఆర్సిక ఆదాయం వస్తుందన్నారు. సేవా రం గం ద్వారా రూ.9,549 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. మొత్తంగా జిల్లా వార్షిక ఆదాయం రూ.34,336కోట్లు వస్తుందన్నారు. కేవలం వచ్చారంగం ద్వారానే రూ.7,734కోట్లు మహర్ని కాదాయం వస్తుందన్నారు. ఖనిజ సంపద ద్వారా జిల్లాకు రూ.694 కోట్లు వార్షిక ఆదాయం లభిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ బాపట్ల ప్రణాళికలో 50 వేల మంది క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించారని ఆయన వివరించారు. చీరాల ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్యశాలగా అభివృద్ధి చేస్తామన్నారు. పరిశుభ్రమైన తీర ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో బౌద్ధ స్తూపం, సూర్యలంక బీచ్, చీరాల ఓడరేవు, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన వివరించారు. సమగ్ర ప్రణాళిక అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో అడుగులు వేయాలని ఆయన సూచనలు చేశారు. సామాజిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించామని తెలిపారు.భవిష్యత్తు తరాలకు అందరూ కలిసికట్టుగా తోడ్పాటు నందించాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. సూక్ష్మ ప్రణాళికతోనే అభివృద్ధిని సాధించగలమన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. ప్రతి ఎకరాకు నీరందిస్తేనే ఇది సాధ్యమన్నారు. భవిష్యత్తు తరాలకు అన్ని వనరులు సమకూర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కోస్తా తీర ప్రాంతంలో ప్రజలందరికీ సురక్షితమైన తాగు నీరు సమృద్ధిగా అందించగలిగితే అభివృద్ధి బాటలోకి బాపట్ల జిల్లాలో అడుగులు వేస్తోందని చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య అన్నారు. చేనేత రంగాన్ని ఆధునికీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. చర్చించిన అంశాలన్నీ అమల్లోకి తీసుకురావాలన్నా రు. మరింత ప్రాణాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లాలో బీచ్ ల అభివృద్ధి జరిగితే భవిష్యత్తులో అన్ని రంగాలు అభివృద్ధిలోకి వెళ్తాయని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే అభివృద్ధి చాలా సులువేనన్నారు. 2,047 నాటికి మనం ఏం చేయాలి, ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళ్లాలో ప్రణాళికలతో సాగాలన్నారు. అప్పుడే గాంధీజీ కన్న కలలు సహకారం అవుతాయన్నారు. ఆక్వా పర్యాటక రంగం అభివృద్ధికి మంచి ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు. అనంతరం మత్స్యకారుల కొరకు ఇస్రో రూపొందించిన ట్రాన్స్ పాండర్ లను 150 మంది మత్స్యకారులకు మంత్రులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 40 వేల రూపాయలు విలువచేసి ఒక్కొక్క యంత్రం పనితీరును వివరించారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంపై పాఠశాలల్లో ఏర్పాటుచేసిన క్విజ్, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినిలకు ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపిస్తాం

### ప్రతినబూనిన కూటమి నాయకులు



**పెడన, అక్టోబర్ 8 ( ఆంధ్రపత్రిక) :** కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసనమండలి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకుంటామని కూటమి నాయకులు ప్రతిన బూనారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంగళవారం నాడు పెడన పట్నంలోని టిడిపి కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా కూటమి నాయకులతో సమావేశం జరిగింది. కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ తెనాలిలో టిడిపి టికెట్ ను త్యాగం చేసిన రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాసు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని ఈసారి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలన్నారు.ఓటర్ల నమోదు కు సచివాలయ ఉద్యోగులకు ఉపయోగించుకోవాలని కోరారు. 2021 అక్టోబర్ నాటికి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఓటర్లుగా అర్హులని తెలిపారు. శాసనమండలి సభ్యుడు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం కౌన్సిల్లో కూటమికి మెజారిటీ అవసరం ఎంతైనా ఉందన్నారు. మరో రెండు రోజుల్లో కూటమి అభ్యర్థిగా ఆలపాటిని అధికారికంగా ప్రకటించనున్నారు అని చెప్పారు.

గతంలో ఎమ్మెల్సీ వోటర్ లిస్ట్ ఇప్పుడు పనికిరాదని కొత్తగా అర్హులైన ప్రతి ఒక్కరూ రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గం నుంచి ఆలపాటికి భారీ మెజార్టీ వచ్చే విధంగా తాము చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం ఓటర్ల నమోదు ప్రక్రియను వేగం చేస్తామన్నారు. అభ్యర్థి ఆలపాటి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గాంధారి పుత్రులను ఓడిం చామని అదే ఉత్సాహంతో ఇప్పుడు శాసనమండలికి తనను గెలిపించాలని కోరారు. కౌన్సిల్లో గతంలో పెద్ద మనుషులు ఉండే వారని ఇప్పుడు రౌడీలు హంతకులు ఉంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఈ ఎన్నిక యూనిట్ టెస్ట్ లాంటిదని చెప్పారు. జనవరి చివరిలో ఎన్నికలు ఉండొచ్చు అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బిజెపి సమన్వయకర్త పుప్పాల రామాంజనేయులు జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు అబ్దుల్ ఖయ్యూమ్ (హన్ను )యక్కల శ్యామలయ్య కాసగాని శ్రీనివాసరావు కట్ట సతీష్ కూనపరెడ్డి వీరబాబు వరుదు రామకృష్ణ కూనపరెడ్డి రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరలా ఎన్డీఏ కూటమి సత్తా చాటాలి

### ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పై ఎన్డీయే కూటమి నేతలకు దిశానిర్దేశం- పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు,అక్టోబర్ 8 ( ఆంధ్రపత్రిక) :** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించి, మరలా సత్తా చాటాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళ మాధవి అధ్యక్షతన డివిజన్ అధ్యక్ష, కార్యవర్గంతో పాటు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్, రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అన్నీ అనుబంధ కమిటీలు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల మరియు కమిటీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని మనము గౌరవించుకోవాల్సిన అవసరం ఉన్నదని, ఇందుకోసం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి డివిజన్ లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్క గ్రాడ్యుయేటర్ (డిగ్రీ లేదా బిటెక్) కూడా తన ఓటు హక్కును వినియోగించుకునేలా, ఓటర్ గా నమోదు చేయించుకునే బాధ్యత ప్రతి ఎన్డీఏ కూటమి నాయకుడు తీసుకోవాలని గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర, గళ్ళ రామచంద్రరావు, కసుకుర్తి హనుమంతరావు,కనపర్తి శ్రీనివాస్ రావు, దాసరి జ్యోతి,ఆళ్ళ హరి, తేలుకుట్ల హనుమాయమ్మ, కొమ్మినేని కోటేశ్వరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, మొహమ్మద్ రఫీ మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యాత్రికుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు, గజ ఈతగాళ్లు



**బాపట్ల ,అక్టోబర్ 8 ( ఆంధ్రపత్రిక) :** బాపట్ల మండలం సూర్యలంక తీరంలో అలల తాకిడికి కొట్టుకుపోతున్న యువకుడిని పోలీసులు గజ ఈత గాళ్లు కాపాడారు. మంగళవారం హైదరాబాద్ పట్టణానికి చెందిన దయాకర్ మహేష్ కుటుంబం సభ్యులతో కలసి బాపట్ల సూర్యలంక బీచ్‌లో ఆహ్లాదకరంగా గడుపుతుండగా ఒక్కసారిగా వచ్చిన రాకాసి అలల తాకిడికి దయాకర్ మహేష్ సముద్రంలోకి కొట్టుకుపోతుండడంతో అక్కడే విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు సముద్రంలోకి వెళ్లి యాత్రికుడి ప్రాణాల ను రక్షించి ఒడ్డుకు చేర్చారు. పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్లు స్పందించిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు.

కుటుంబ సభ్యులు, బంధువులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గొల్లమందల గ్రామంలో పొలం పిలుస్తోంది



**ఎ. కొండూరు, అక్టోబర్ 8 ( ఆంధ్రపత్రిక) :** రబీ మొక్కజొన్న సాగులో రైతులు కొన్ని యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చుని మండల వ్యవసాయ శాఖాధికారి షేక్.టిప్పుసుల్తాన్ మంగళవారం తెలియజేశారు. ముఖ్యంగా రబీలో అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు విత్తనాలు వేసుకోవాలి. అలాగే సంకర రకాలకు విత్తన మోతాదు ఎకరానికి 8 కేజీలు మరియు సాళ్ల మధ్య దూరం 60 సెంటీమీటర్లు, మొక్కల మధ్య దూరం 20 సెంటీమీటర్లు ఉండేటట్లుగా చూసుకోవాలి. కిలో విత్తనానికి 3 గ్రాముల మాంకోజెబ్ లేదా థైరామ్ తో విత్తన శుద్ధి చేసుకుంటే లేత దశలో మొక్కజొన్నకు ఆశించే తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చు. విత్తిన వెంటనే 48 గంటల లోపు పెండిమిథాలిన్ ఎకరాకు ఒక లీటరు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. వెడల్పాకు, గడ్డి జాతి కలుపు నివారించడానికి టెంబోట్రయాన్ 34.4% ఎస్సీ ం అట్రాజిన్ 50 శాతం మందును టెంబోట్రయాన్ 115 మి.లీ.బీ అట్రాజిన్ 400 గ్రాములు ఎకరానికి పంటవేసిన 15 లేదా 18 రోజుల లోపు పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. ఏ.రామచంద్రరావు, గ్రామ పెద్దలు, ఆర్.ఎస్.కె. సిబ్బంది నవీన్, రైతులు పాల్గొన్నారు.

### హిందూ బంధువుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

## గోశాల కమిటీ సమావేశం





**పెడన, అక్టోబర్ 8 ( ఆంధ్రపత్రిక) :** సోమవారం హిందూబంధువుల ఐక్యవేదిక- పెడన ఆధ్వర్యంలో గోశాల కమిటీ సమావేశం జరిగింది. పెడన లో ఉన్న 62 దేవాలయాల లోని గోశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సనాతన ధర్మానికి పునాది గోమాత అని గోవులను కాపాడే బాధ్యత ప్రభుత్వానికి కూడా ఉందని, గోశాల నిర్మాణ మరియు నిర్వహణకు ప్రభుత్వం నుండి నిధులు కేటాయించేలా పని చెయ్యాలని కమిటీ తీర్మానం చేసింది. తీర్మానం లో భాగముగా గోశాల కమిటీ సభ్యులందరూ పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ని వారి కార్యాలయం లో కలసి గోశాల నిర్మాణ మరియు నిర్వహణ కొరకు ప్రభుత్వ సహాయ సహకారాలను అందించాలని మనవి చేయడం జరిగింది. ఎమ్.ఎల్. ఏ స్పందించి మంచి పని చేస్తున్నారు, 62 దేవాలయాల కమిటీ సభ్యులు కలసి ఒక మంచి కార్యక్రమం చేయడం చాలా సంతోషముగా ఉందని, నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇవ్వడం జరిగింది.

## పల్లె పండగ వారోత్సవాలను విజయవంతం చేయాలి

### ఎంపీడీవో సింగయ్య



**అద్దంకి, అక్టోబరు 8(ఆంధ్రపత్రిక):** మంగళవారం ఎంపీడీవో కార్యాలయము నందు జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి అక్టోబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే పల్లె పండగ గ్రామ పంచాయతీ వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు అన్నారు కావున మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలను అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ పల్లె పండగ వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశం ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి గ్రామపంచాయతీలో చేపట్టబోయే పనులను సిటిజన్ నాలెడ్జ్ బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఏపీఓ గాయత్రి మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి 25.50 కోట్ల పని దినాలను కల్పించడం మూడువేల కిలోమీటర్ల సిసి రోడ్లు 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు 65 ఎకరాల్లో హార్టికల్చర్లను 25 వేల ఎకరాలలో ఫార్మా పండ్లను 35 వేల ఎకరాలలో ట్రెండ్లు ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనులలో వ్యక్తిగత రైతులకు పండ్ల తోటలు గోకులాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు గ్రామాలలో నీటి ఎద్దడని తగ్గించడానికి చెక్ డ్యాములు కుంటలు ఏర్పాటు చేస్తామని ప్రతి వ్యక్తికి వంద రోజులు పనిని ఉపాధి హామీ పథకం ద్వారా కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య ఏపీవో గాయత్రి ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక



**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ (ఇ జి ఎఫ్) జిల్లా కమిటీని స్టేట్ ప్రెసిడెంట్ కండెల ఆంజనేయులు , జగన్నాధం బాబురావు స్టేట్ ప్రధాన కార్యదర్శి కలిసి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడమైనది.

**ఇ జి ఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు**

1.శ్రీ సొరకాయల తిరుపత య్య (ప్రెసిడెంట్)2.జగన్నాధం మోహన్ (జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్)3. త్యాగరాజ్ (వైస్ ప్రెసిడెంట్) 14..రవి కుమార్ (ప్రధాన కార్యదర్శి ),5. గాంధీ (సహాయ కార్యదర్శి) 1,6. ధ్రువ కుమార్ (కోశాధికారి ),7. చంద్ర శేఖర్ ( జిల్లా సోషల్ మీడియా కన్వీనర్) ,8.శ్రీరామ రాంబాబు (కార్యని ర్వాహణా సభ్యులు 1),9.కండెల మాదవి దర్శి (కార్యనిర్వాహన సభ్యురాలు 2).

# వాస్తవాలు మాట్లాడాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ప్రభుత్వంపై బురదచల్లేం దుకు చూస్తున్నారని మండిపడ్డారు. విజయవా డలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, బోడె ప్రసాద్ పాల్గొన్నారు. వరదలు వచ్చిన 15-20 రోజుల్లోనే బాధితులకు ప్రభుత్వం పరిహారం పంపిణీ చేసిందని గద్దె రామ్మో హన్ అన్నారు. 98 శాతం మందికి సాయం అందిందని.. సాంకేతిక కారణాలతో 2 శాతం మందికి అంద లేదని చెప్పారు. త్వరలోనే వారికీ పరిహారం అందజేస్తా మన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాయం అందాలని సీఎం చంద్రబాబు ఆదే శించారన్నారు. పరిహారం అందలేదనే ఫిర్యాదులు బాధితుల నుంచి రాకూడదని అధికారులకు ఆయన స్పష్టం చేశారని చెప్పా రు. వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని.. ప్రజలకు వాస్తవాలు తెలియాలని వసంత కృష్ణప్రసాద్ అన్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రైతులకు హెక్టారుకు రూ.25వేలు చొప్పున సీఎం చంద్రబాబు పరిహారం అందజేశారని చెప్పారు. ముం పునకు గురైన ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్‌కి రూ.25వేలు, ఫస్ట్ ఫ్లోర్‌కి రూ.10వేల సాయం ఇచ్చారని తెలిపారు. సీఎం 11 రోజుల పాటు బస్సులోనే ఉంటూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రజలను ఆదుకున్నారన్నారు.

# ఎపిలో రూ.50లకే టమాటా విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుదల అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవ సా య శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ కార్యదర్శి అహ్మద్ బాబు,మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత, సంబంధిత అధికారులతో సోమవారం సచివాలయంలో అత్యవసర సమీక్ష నిర్వహించారు. కిలో రూ.50 కే 13 జిల్లాల్లో రైతు బజార్ల ద్వారా టమాటా విక్రయాలు నేటి నుంచే చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు.మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతుల నుంచి నేరుగా టమాట, ఉల్లి సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. 1.35 లక్షల కేజీల టమాటా, ఉల్లి 21 వేల కిలోలు రైతుల నుంచి సేకరించి వాటిని రైతు బజార్లకు సరఫరా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా సాధారణ ధరల కు టమాట, ఉల్లి విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. రైతు బజార్లలో కూరగాయలు విక్రయించే ధరల పట్టిక తప్పని సరిగా ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అచ్చెన్నా యుడు ఆదేశించారు.

# ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

వారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారు జామునుంచే బారులు దీరారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆరో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తును నిర్వహించారు. నవరాత్రులలో ఏడవ రోజు బుధవారం మూల నక్షత్రం కావడంతో అమ్మవారు సరస్వతి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారికి బుధవారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ప్రభుత్వం తరపున ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.శరన్నవరాత్రుల్లో అమ్మవారు.. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ క్రమంలో ఏడో రోజు అంటే ఆశ్వయుజ మాస శుక్ల పక్ష సప్తమి రోజు దుర్గమ్మ వారు.. సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. చదువు, విజ్ఞానం, సంగీతం, కళలకు దేవతగా సరస్వతి దేవిని భక్తితో కొలుస్తారు. ఓం శ్రీసరస్వతీ దేవియే నమ: అనే మంత్రం ఈ రోజు చదువుకోవాలి. ఈ రోజు.. అమ్మవారికి అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బరి ప్రసాదంతోపాటు దద్యోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. ఇక సర స్వతి దేవిని తెలుపు రంగు చీరతో అలంకరిస్తారు. అయితే అమ్మవారి జన్మ నక్షత్రం.. మూలా రోజున అమ్మవారిని దర్శిం చుకుంటే.. శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇక ఈ రోజు అమ్మవారిని పూజించడం వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని విశ్వసిస్తారు. శరన్నవరాత్రుల్లో మూల నక్షత్రం రోజు సరస్వతి దేవిని ఆరాధిస్తారు. సప్తమి తిథి సరస్వతి అమ్మవారిది. ఇక అష్టమి దుర్గాదేవి. నవమి, మహార్నవమి మహిషాసుర మర్ధిని పూజిస్తారు. మూల నక్షత్రం ఉన్నప్పుడే సరస్వతి దేవిగా దుర్గమ్మను అలంకరించి.. పూజిస్తారు. మరోవైపు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దుర్గమ్మ వారు.. బుధవారం సరస్వతి దేవిగా దర్శనమి వ్వనున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి జన్మ నక్షత్రం రోజు.. లక్షలాది మంది భక్తులు ఇంద్రకీ లాద్రికి పోటెత్తనున్నారు. ఇప్పటికే గత ఆరు రోజులుగా వివిధ రూపాల్లో దర్శమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు.

# ప్రభుత్వ తీరుకు వైద్యులు నిరసనలు..

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా వారు ఈ సాయంత్రం ప్రదర్శన నిర్వహించనున్నారు.

# అందరికీ సమాన హక్కులు

**గుంటూరు,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించాలన్నదే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధ్యేయమని, అందుకోసమే ఆయన పోరాడుతున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రతి ఒక్క కులాన్ని, మతాన్ని గౌరవించుకోవాలని పవన్ కల్యాణ్ చెప్తారని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడడం వైసీపీకి అలవాటేనని విమర్శించారు. ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రతిసారి జనసేన వాళ్లకు అండగా నిలబడుతూ వస్తుదని వెల్లడించారు. తిరుపతి లడ్డూ వివాదం సృష్టించిందే వైసీపీ అని ఆరోపించారు. వైసీపీ పాలనలో మతం, భాష అంటూ ప్రజలను విడగొట్టారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయాన్ని ప్రతిపక్షాలు వృథా చేసుకోవద్దని, గ్రామస్థాయిలో పర్యటించి ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలన్నారు. గుంటూరు జిల్లాలో యువతకు ఉపాధి కల్పిస్తామని, వాణిజ్య పంటలు పండించే రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు.

# బాలికపై అఘాయిత్యం అమానుషం

(మొదటి పేజీ తరువాయి)

కలిగిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు.ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేదంటే నిందితుడు తప్పించు కోవడానికి ఆస్కారం కలిగేదని అన్నారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు." ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదే శించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందచేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్ర మత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకులను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందిం చాలని ఆదేశించాను" అని పవన్ పేర్కొన్నారు.

# జాతీయ రహదారులపై మెరుగైన సౌకర్యాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఛార్జింగ్ స్టేషన్లు, పార్కింగ్, డార్మిటరీ, ఫుడ్ కోర్టు, ఏటీఎం, వాహనాల రిపేరింగ్ షాప్, ఫార్మసీ వంటివి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయంటూ ఆ మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.ఈ విధానం వల్ల జాతీయ రహదారులపై ప్రయాణికులకు మెరుగైన, ఆనందదాయకమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కొత్తగా ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని చెప్పారు.ఆయా సౌకర్యాలు అందించే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు రానున్న రోజుల్లో మెరుగైన సేవలకు హంసఫర్ అనేది పర్యాయపదంగా మారనుందని చెప్పారు. ప్రయాణికులతో పాటు డ్రైవర్లకూ జాతీయ రహదారుల వెంబడి సేవలు లభిస్తాయన్నారు.

# జైరామ్ రమేశ్ సంచలన ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. ఈసీకి మెమొరాండం సమర్పిస్తాం. ఫిర్యాదు చేస్తాం. మా ప్రశ్నలకు ఈసీ సమాధానం ఇస్తుందనే అనుకుంటున్నాం. 10-11 రౌండ్ల ఫలితాలు ఇప్పటికే బయటకు వచ్చాయి. కానీ 4-5 రౌండ్లనే ఈసీ వెబ్‌సైట్ అప్‌లోడ్ చేసింది. ఇది అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చే ఎత్తుగడే అని జైరామ్ రమేష్ అన్నారు. అయితే అధైర్యపడాల్సిన పనిలేదని, ఆట పూర్తయినట్టు కాదని అన్నారు. ప్రజాతీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగానే వస్తుందని, ప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేయబోతు న్నామని చెప్పారు. కాగా, జైరామ్ రమేష్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మీ ఆరోపణలు పూర్తిగా ఊహాజనితమని, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొంది.

# గడిచిన ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు అమిత్‌షా, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, హర్‌దీప్‌సింగ్ పూరీలతో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు వరుస సమావేశాలతో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన చంద్రబాబు.. తాజాగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీలు భరత్, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చేలా చూడాలని కోరాం అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని జాతీ య రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరాను. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించాను.



డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతాయి. విశాఖ రైల్వే జోన్ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విశాఖ రైల్వే జోన్‌కు భూమి ఇవ్వలేక ఐదేళు కాలయాపన చేశారు. మేం వచ్చాక విశాఖ రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం. విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఫోర్ లైన్లు వేయాలని రైల్వే మంత్రిని కోరాను. అమరావతి నుంచి విజయవాడ రైల్వే లైను కోరాం. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ కనెక్ట్ చేయాలని కోరాం. నరసాపురం- మచిలీపట్నం, రేపల్లె-బాపట్ల లైన్లు ఇవ్వాలని కోరాం. నడికుడి- శ్రీకాళహస్తి, కోటిపల్లి- నరసాపురం మధ్య రైల్వే లైన్లు ఇవ్వాలని కోరాం. కొన్ని రైల్వే లైన్లకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.. దానిపై చర్చిస్తాం. రాష్ట్రంలో రూ.75 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయి. 2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం కావొచ్చు. ఐటీ లిటరసీ, డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరాం. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరాం. వచ్చే అవకాశం ఉంది. ఏఐ సాయంతో వచ్చే స్టార్టప్‌లను మరింత ప్రోత్స హిస్తాం. క్లౌడ్‌లో ఉన్న నాలెడ్జ్‌ను పూర్తిగా వినియోగించుకుంటాం. హైదరాబాద్- మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రోడ్డు కోసం ప్రతిపాదన ఇచ్చాం. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే బీచ్ రోడ్డును విస్తరిస్తాం. విమానాశ్రయానికి హైవే, బీచ్‌రోడ్డు, మెట్రో ద్వారా రాకపోకలు సాగించే విధంగా అభివృద్ధి చేస్తాం. సివిల్ ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేసే యోచన ఉంది. హైదరాబాద్ నుంచి మచిలీపట్నంకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు ప్రతిపాదించాం. కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారని చంద్రబాబు వివరిం చారు. గిరిజన వర్సిటీని సాలూరులోనే కొనసాగిస్తామని చంద్రబాబు అన్నారు. దానిని మార్చే ఉద్దేశం లేదన్నారు.

# తప్పిన ఎగ్జిట్ పోల్ అంచనాలు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్.. హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాలైంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాలై.. కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా.. హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ.. జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు.

# వినేశ్ ఫోగట్ సంచలన విజయం

**చండీఘడ్,అక్టోబర్ 8 :** హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ఆశలు సఫలం కాకపోయినా.. అందరి దృష్టిని ఆకర్షించిన జులానా సీటులో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫోగట్ ఘన విజయం సాధించారు. మొత్తం 15 రౌండ్లలో వినేశ్ ఫోగట్ 4వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో గెలుపొందారు. ఈ విజయంతో మల్ల యోధురాలు వినేశ్ ఫోగట్ ఎమ్మెల్యే అయ్యారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఆధిక్యం కనబర్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఫోగట్.. ఈవీఎం ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌లో ముందంజలో దూసుకుపోయారు. ఆ తరువాత రౌండ్లలో స్వల్పంగా వెనకపడ్డారు. మొదటి ఏడు రౌండ్లు పూర్తయ్యేసరికి కొంచెం వెనుకపడిన ఫోగట్.. 8వ రౌండ్ నుంచి ఆధిక్యాన్ని కనబర్చారు. 8,9,10, 11, 12 రౌండ్లలో ఆధిక్యం రావడంతో 12 రౌండ్లు ముగిసే సమయానికి 4వేలకు పైగా ఓట్ల ఆధిక్యాన్ని ఫోగట్ సాధించారు. ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే హర్యానాలో బీజేపీకి మెజార్టీ మార్క్‌కు దగ్గరగా ఉంది.

# ఎపి లాయర్ల బస్సు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్‌లో మాట్లాడారు. విజయవాడ నుంచి వెళ్లిన న్యాయవాదుల బృందం బస్సు రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన విష యం తెలిసిందే. ప్రమాద ఘటనపై ఆ రాష్ట్ర సీఎంతో చంద్రబాబు మాట్లాడారు. బాధితులకు అవసరమైన సాయం అంది చాలని సీఎం కోరారు. ప్రమాదంలో విజయవాడకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి జోత్స్న మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై రాజస్థాన్ సీఎంతో మాట్లాడి ప్రమాద బాధితులకు మెరుగైన సాయం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. అడ్వకేట్లు తిరిగి ఇంటికి రావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సీఎం చంద్రబాబు కోరారు.ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న మృతిచెందడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యం పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన సీఎం... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బస్సు ప్రమాదానికి గల కారణాలపై అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని తన కార్యాలయ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మహిళా భద్రత, సాధికారత కోసం ఉద్యమించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గొల్లపల్లి జ్యోత్స్న రాజస్థాన్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరం. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేంద్ర ప్రసాద్ గారు, న్యాయవాదులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ నిర్వహించిన టూర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌కు వెళ్ళే మార్గంలో వీరు ప్రయాణించిన బస్సుకు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రముఖ న్యాయవాది, అఖిల భారత లాయర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే సుంకర రాజేంద్ర ప్రసాద్‌తో పాటు మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి స్థానిక అధికారులు తరలించారు.

# భౌతిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

(మొదటి పేజీ తరువాయి)

పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు గానూ ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలను ప్రకటించింది. గతేడాది (2023) భౌతికశాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పర మాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్ అగోస్తి, హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్-స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యులియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకు 117సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటిం చగా.. నేడు భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్ల డించారు. బుధవారం రసాయ నశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేత లను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి , అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డు లను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీ తలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డు లను అందజేస్తారు.

# ఎపిలో నూతన మద్యం పాలసీ..!

(మొదటి పేజీ తరువాయి)

మద్యం దుకాణాల కోసం నిన్న రాత్రి 9గంటల వరకు 20,310 దరఖాస్తులు వచ్చాయి. అయితే మద్యం షాపుల దరఖాస్తులకు బుధవారం ఆఖరి రోజు కావడంతో నేడు వేలసంఖ్యలో దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఇక మద్యం టెండర్లకు దరఖాస్తులకు గడువు దగ్గర పడడంతో సోమవారం ఒక్కరోజే 12,036 అర్జీలు వచ్చినట్టుగా అధికారులు వెల్లడించారు. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3396 మద్యం షాపులకు లైసెన్సులు ఇచ్చేందుకు నోటిఫికేషన్ ఇవ్వగా మొత్తం ఏడు రోజుల వ్యవధిలో 20,000 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ఏపీ ప్రభుత్వానికి 406.20 కోట్ల రూపాయల ఆదా యం మద్యం షాపుల దరఖాస్తులపైన సమకూరింది. " ఏపీలో ఈ జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల లైసెన్సులకు సగటున ఒక్కో షాపుకు ఆరు చొప్పున దరఖాస్తులు వచ్చినట్టుగా తెలుస్తుంది. కొన్ని జిల్లాలలో మద్యం షాపుల దరఖాస్తులకు తీవ్రమైన పోటీ నెలకొంది. ఏపీలోని విజయనగరం జిల్లాలో 153 దుకాణాలు నోటిఫై చేయగా అక్కడ 1689 దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయి. ఏపీలో ఈ జిల్లాలోనే అత్యధికంగా మద్యం షాపులకు దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఇలా ఏలూరులో 144 దుకాణాలకు కాను 1488 దరఖాస్తులు రాగా, శ్రీకాకుళంలో 158 దుకాణాలకు 1003 దరఖాస్తులు వచ్చాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో 175 మద్యం షాపులకు 1127, ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యం షాపులకు 1519 దరఖాస్తులు వచ్చినట్టు సమాచారం. ఇక ఈనెల 11వ తేదీన మద్యం దుకాణాలకు వేలం పాట నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఆఫ్ లైన్ లో దరఖాస్తులకు ఇలా చెయ్యండి పట్టణాలలో మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు బానే ఉన్నా గ్రామీణ ప్రాంతాలలో దుకాణాల కోసం దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య తక్కువగా ఉందని అధికారులు భావిస్తున్నారు. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఆన్లైన్ విధానంలోనే కాక ఆఫ్లైన్ విధానంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఎక్సైజ్ స్టేషన్లో సంప్రదించాలని అధికారులు చెబుతున్నారు. " రుసుము చెల్లింపులు ఈజీగానే ఇక మద్యం షాపుల కోసం చెల్లించే నాన్ రిఫండబుల్ రుసుము రెండు లక్షల రూపాయలకు సంబంధించి దేశంలోని ఏ వాణిజ్య బ్యాంకులో తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ అయినా అంగీకరిస్తామని అధికారులు చెబుతున్నారు. అవి రాష్ట్ర పరిధిలోని బ్యాంకులే అయి ఉండాలని కూడా స్పష్టం చేస్తున్నారు.

# జాతీయచలన చిత్ర అవార్డులు

**న్యూఢిల్లీ,అక్టోబరు 8 :** భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 70వ నేషనల్ సినీ అవార్డ్స్ ప్రదానోత్సవం.. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము.. విజేతలకు అవార్డులని అందించారు. ఈ వేడుకకు దాదాపు అన్ని సినీ ఇండస్ట్రీక్రి చెందిన నటీనటులు, ప్రముఖులు హాజర య్యారు. తెలుగు నుంచి 'కార్తికేయ 2'కి ఉత్తమ ప్రాంతీయ చిత్ర కేటగిరీలో పురస్కారం దక్కింది. దర్శకుడు చందు మొండేటి దీన్ని అందుకున్నారు. 'తిరు' చిత్రానికి ఉత్తమ నటిగా నిత్యా మీనన్, 'కాంతార' మూవీకి గానూ ఉత్తమ నటుడిగా రిషభ్ శెట్టి అవార్డులు అందుకున్నారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రదానం చేశారు. టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కి అవార్డ్ ఇవ్వాలి. కానీ లైంగిక ఆరోపణల కేసు కారణంగా దీన్ని రద్దు చేశారు. 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలు అట్టహాసంగా సాగింది. ఇందులోభాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో చలన చిత్ర పరిశ్రమలో ప్రతిభ



కనబర్చిన వారికి అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగులో స్టార్ హీరో నిఖిల్ హీరోగా నటించిన కార్తికేయ 2 చిత్రానికి బెస్ట్ తెలుగు ఫిల్మ్ విభాగంలో జాతీయ అవార్డు దక్కింది. కాగా ఈ చిత్రానికి టాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ చందు మొండేటి దర్శకత్వం వహించగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. మిస్టరీ, యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఇక కన్నడలో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రానికి కూడా రెండు అవార్డులు లభించాయి. ఇందులో ఉత్తమ నటుడి విభాగంలో రిషబ్ శెట్టి, బెస్ట్ పాపులర్ సినిమా విభాగంలో కాంతార చిత్రానికి నేషనల్ అవార్డులు లభించాయి. ఈ చిత్రం పాన్ ఇండియా భాషలలో విడుదల చెయ్యగా పెద్ద హిట్ అయ్యింది. రిషబ్ శెట్టి మాట్లాడుతూ కాంతారా చిత్రానికి రెండు అవార్డులు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలి పారు. అలాగే రీజినల్ చిత్రాలని అవార్డులతో ప్రోత్సహిస్తే ఎంతో మంది దర్శకనిర్మాతలు సినిమాలు చెయ్యడానికి ముందుకు వస్తారని అన్నారు.



# గజరాజ రక్షక గోవిందా...
# గరుడగమన గోవిందా...

**తిరుమల, అక్టోబర్ 08 (ఆంధ్రపత్రిక) ;** బ్రహ్మోత్సవాలలో 5వ రోజు రాత్రి 6:30 గంటలకు శ్రీ మలయ్యప్ప స్వామి గరుడ వాహనంపై తిరుమాడా వీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. లక్షలాదిమంది భక్తులు గోవింద నామస్మరణతో, తిరు వీధులు మార్మోగాయి. శ్రీ మల్లప్ప స్వామి విశేష ఆభరణాల అలంకృతులై, నూతన పట్టు పీతాంబరాలు, వజ్రా వైఢూర్యా మణికంఠ హారాలతో, గరుడ వాహనంపై ఊరేగారు. మూలమూర్తి అయిన వెంకటేశ్వర స్వామి వారికి నిత్యం అలంకరించే సహస్రనామావళి, మకర కంఠి, లక్ష్మీ హారాన్ని, బ్రహ్మోత్సవాలలో గరుడ సేవ రోజున మలయప్ప స్వామికి అలంకరిస్తారు. ఇదేగాక శ్రీవల్లి పుత్తూరు నుంచి తెచ్చిన గోదాదేవి మాలను, చెన్నై నుంచి వచ్చిన నూతన గొడుగులను ఈ ఉత్సవంలో ఏర్పాటు చేస్తారు. అందుకే ఈ సేవ అత్యంత ప్రాముఖ్యతను సంచరించుకుంటుంది. ఈ వాహన శ్రేణిలో, బ్రహ్మరథం ముందువైపు రాగా, గజాలు అశ్వాలు, వృషభలు వందిమాగదులు వివిధ దేవతామూర్తుల ఆకారాలతో కళాబృందాలుతమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, వాహన శ్రేణి లో వెంట రాగా వేద పండితుల వేద ఘోష నడుమ శ్రీ మల్లప్ప స్వామి అంగరంగ వైభవంగా గరుడ వాహనంపై తిరు మాడా వీధులలో అత్యంత వైభవంగా ఊరేగుతూ, భక్తులను కటాక్షించారు. మంగళవారం గరుడసేవను పురస్కరించుకొని మధ్యాహ్నానికల్లా తిరుమల మాడవీధులలోని అన్ని గ్యాలరీలు



భక్తులతో నిండిపోయాయి. తిరువీధులన్నీ కూడా భక్త జనసంద్రంగా మారింది. భక్తులకు ఇబ్బందులకు గురికాకుండా టీటీడీ యంత్రాంగం వారికి అవసరమగు త్రాగునీరు, అల్పాహారం, పాలు, మజ్జిగ సరఫరా చేసారు. తిరుమలలో గ్యాలరీలు నిండిపోయి బయట వేచి ఉన్న భక్తుల కోసం పెద్ద పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా వాహన శ్రేణి గమనాన్ని వీక్షించే విధంగా ఏర్పాటు చేశారు. శ్రీ మహావిష్ణువుకు నిత్యవాహనం గరుత్మంతుడు. భగవంతుడు గరుడుని అధిష్టించే పయనం కొనసాగిస్తాడు. అందుకే ఈ అందుకే ఇతర ఉత్సవాల కంటే గరుడోత్సవానికి అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది. ఈ ఉత్సవ కార్యక్రమంలో, టీటీడీ ఈవో శ్యామల రావు, అదనపు కార్యనిర్వాహణాధికారి,









వెంకయ్య చౌదరి, భద్రతాధికారి శ్రీధర్, ఆలయ ఉప కార్య నిర్వహణ అధికారి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



## గ్యాలరీలలో ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈఓ, అదనపు ఈవో

**తిరుమల, అక్టోబర్ 08 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి జరుగనున్న గరుడ వాహన సేవను దర్శించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు గ్యాలరీల్లో వేచి ఉన్నారు. ఉదయానికల్లా గ్యాలరీలు భక్తులతో నిండాయి. ఉదయం 5 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభమైంది. తూర్పు-పశ్చిమ-ఉత్తరం-దక్షిణ మాడవీధుల్లో గల 200కు పైగా గ్యాలరీల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు కూర్చున్నారు. భక్తుల కోసం ఉదయం 5 నుండి 6 గంటల మధ్య పాలు, కాఫీ, ఉదయం 6.30 నుండి 8 గంటల మధ్య ఉప్మా, పొంగళి పంపిణీ చేశారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకు సాంబార్ అన్నం, టమాటా అన్నం, స్వీట్ పొంగల్ అందించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి దాదాపు 3 గంటల వరకు భక్తులకు రెండు లక్షలకు పైగా పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. సాయంత్రం సుండల్, కాఫీ, పాలు మళ్లీ పంపిణీ చేశారు. సాయంత్రం 6.30 గంటలకు గరుడవాహనం ప్రారంభం కానుండగా ఉత్తర, తూర్పు మాడ వీధుల్లో సాయంత్రం 6 గంటల వరకు వెజిటబుల్ కిచిడీ పంపిణీ చేశారు. టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వీరబ్రహ్మంతో కలిసి గ్యాలరీలను పరిశీలించి భక్తులకు అందజేస్తున్న అన్నప్రసాదాలు, తాగునీరు, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. వాహన సేవ పూర్తయ్యే వరకు డిప్యూటేషన్ సిబ్బంది వారికి కేటాయించిన స్థానాల్లో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో మీడియాతో మాట్లాడుతూ, గరుడ సేవను చూడటానికి తిరుమల నాలుగుమాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను మంగళవారం సాయంత్రం పరిశీలించినట్టు తెలిపారు. గ్యాలరీలలో వేచి ఉండే ప్రతి భక్తుడికీ గరుడ వాహనంపై ఉన్న శ్రీ మలయప్ప స్వామివారి దర్శనం చేయించిన తరువాతే స్వామివారు ఆలయానికి వేంచేస్తారని తెలిపారు. ఇప్పటికే గ్యాలరీల్లో లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు లాంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. తాను చాలామందితో మాట్లాడానని, అందరూ టీటీడీ ఏర్పాట్లపై సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలుగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని వివరించారు.

**శ్రీవారి సేవకులకు ప్రశంసలు**

నాలుగు మాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు తెల్లవారుజాము నుంచి అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల నిస్వార్థసేవలను టీటీడీ ఈవో కొనియాడారు. దాదాపు 1500 మంది శ్రీవారి సేవకులు ఆహారపొట్లాల ప్యాకింగ్, గ్యాలరీలలో అన్నప్రసాదాల వితరణ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తాగునీటి పంపిణీ తదితర సేవలందించారు.

**ఉదయం 5 గంటల నుండి భక్తులకు అన్నప్రసాదాలు**

**ఉదయమే నిండిన గ్యాలరీలు**

**దాదాపు 1500 మంది శ్రీవారి సేవకుల సేవలు**

**సీనియర్ అధికారుల పర్యవేక్షణ**

# గరుడ సేవలో భక్తులను మైమరపింపచేసిన 15 రాష్ట్రాల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు

## - కళాబృందాల ప్రదర్శనతో పులకించిన సప్తగిరులు

**తిరుమల, అక్టోబర్ 08 (ఆంధ్రపత్రిక) ;** తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదో రోజు మంగళవారం రాత్రి గరుడ వాహన సేవలో సాంస్కృతిక వైవిధ్యం కనిపించేలా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ సంప్రదాయ కళలను చక్కగా ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు రాజస్థాన్, తెలంగాణ, పాండిచ్చేరి, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, మహారాష్ట్ర, మణిపూర్, కేరళ, త్రిపుర, జారండ్, ఉత్తర ప్రదేశ్, అస్సాం 15 రాష్ట్రాల నుండి విచ్చేసిన ఆయా రాష్ట్రాల సుప్రసిద్ధ, జానపద కళారూపాల ప్రదర్శనతో భక్తులను భక్తి సాగరంలో ముంచారు. తిరుమాడ వీధులు భారతీయ తాత్విక చింతనతో పులకించి, మురిసిపోయింది. మొత్తం 28 కళా బృందాలు 713 మంది కళాకారులు పాల్గొన్నారు.రాజస్థాన్ కు చెందిన శ్రీ రూప్ సింగ్ బృందం ప్రదర్శించిన చారి రూపకం, తెలంగాణ నుండి శ్రీ అశోక్ బృందం థింసా నృత్యం, తెలంగాణ శ్రీ గోపీనాథ్ బృందం నుండి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం రూపకం, గుజరాత్ కు చెందిన శ్రీ చేతన్ జెట్వా బృందం ప్రదర్శించిన తిప్పని గర్భ జానపద నృత్యం, మధ్యప్రదేశ్ కు





చెందిన శ్రీ మయాంక్ తివారీ బుందేల?ండ్ నృత్య విన్యాసాలు ఆలరించాయి. ఒరిస్సాకు చెందిన శ్రీ రవినారాయణ్ భూమి నృత్యం , హైదరాబాద్ కు చెందిన శ్రీమతి శ్వేత భంగ్ర నృత్యం, మహారాష్ట్రకు చెందిన డా. రాహుల్ హోలడే ప్రదర్శించిన లావని గోందల్ నృత్యం, కేరళకు చెందిన శ్రీరవీంద్ర నంబియార్ బృందం ప్రదర్శించిన మయూర నృత్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.మణిపూర్ కు చెందిన శ్రీమతి గోవిందమ్మ ప్రదర్శించిన సాంప్రదాయ మణిపూరి నృత్యం, త్రిపురకు చెందిన శ్రీ అల్లంజంపన్ ప్రదర్శించిన కొరియా వంగళ నృత్యం, జార?ండ్ కు చెందిన శ్రీ అన్సర్ దివాకర్ ప్రదర్శించిన ముందరి నృత్యం, కేరళకు చెందిన శ్రీ మహదేవన్ ప్రదర్శించిన ఒరియాడి నృత్యం , అస్సాంకు చెందిన శ్రీ జోయ్ దేవ్ అస్సామిబిహు నృత్యం, ఉత్తర ప్రదేశ్ కు చెందిన శ్రీ ఉమాశంకర్ దేల్ల బృందం ప్రదర్శించిన కజరీ నృత్యం భక్తిరసాన్ని నింపాయి. తిరుపతి ఎస్వీ సంగీత నృత్య కళాశాలకు చెందిన విద్యార్థులచే భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు, శ్రీమతి శోభారాణి, శ్రీ వంశీధర్, శ్రీ శ్రీనివాసులు, శ్రీమతి కోకిల కోలాట బృందాల ప్రదర్శన, కడప మరియు రాజమండ్రికి చెందిన డప్పుల విన్యాసాలు, కర్నాటకకు చెందిన శ్రీమతి ఇందు భరత నాట్యం, తిరుపతికి చెందిన డా. మురళీకృష్ణ బృందం ప్రదర్శించిన శ్రీనివాస కళ్యాణ రూపకం భక్తులును పరవసింపచేసింది.



తిరుమలలో గరుడ సేవ రోజు మాడావీధులలో అస్వస్థకు గురైన భక్తురాలకు, చికిత్స అందిస్తున్న టీటీడీ వైద్య సిబ్బంది.



# కిక్లి, గర్భ, హొజాగిరి నృత్యాలతో అలరించిన కళాబృందాలు

తిరుమల, అక్టోబర్ 08 (ఆంధ్రపత్రిక) ; శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఉత్తర భారతదేశం నుండి వచ్చిన కళాకారుల ప్రత్యేకమైన జానపద కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వాటిలో పంజాబ్‌లోని కిక్లి, త్రిపురలోని హొజాగిరి, గుజరాత్‌లోని గర్బా నృత్యాలు వాహనాల సేవలో ప్రత్యేకంగా నిలిచాయి. శ్రీవారి మోహిని అవతారం ముందు 14 రాష్ట్రాలకు చెందిన 490 మంది కళాకారులు ప్రదర్శన ఇచ్చరు.











# మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు

**తిరుమల, అక్టోబర్ 08 (ఆంధ్రపత్రిక) ;** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయి ద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కో లాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించు కున్నారు.







మోహినీ అవతారం - మాయా మోహ నాశనం ఈ అలంకారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయ లోలులు కాక తప్పదని స్వామి వారు ఈ రూపంలో చాటి చెబుతున్నారు.

వాహనసేవ లో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయ ర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఈవో జె శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గరుడ వాహనం**

సాయంత్రం 6:30 గంటలకు విశేషమైన గరుడవాహనంపై శ్రీమలయప్పస్వామివారు కటాక్షిస్తారు.

**గరుడ వాహనం - సర్వపాప ప్రాయశ్చిత్తం**

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్పపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.









# మహా లక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ











**విజయవాడ, అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** దసర నవరాత్రి ఉత్సవాలు ఆరో రోజుకు చేరాయి. ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గాదేవి నేడు మహా లక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మలగన్న అన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మని దర్శించుకునేందుకు తెల్లవారు జామున 4 గంటల నుంచి భక్తులు బారులు దీరారు. ఇక నవరాత్రులలో ఏడవ రోజు అక్టోబర్ 9 బుధవారం ముఖ్యమైన మూల నక్షత్రం.. దుర్గాదేవి మూల నక్షత్రంలో సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నది దుర్గమ్మవారు.








# అమ్మవారికి సారె..

## ఇంద్రకీలాద్రి చేరుకున్న పూత్తలపట్టు ఎమ్మెల్యే డా.మురళీమోహన్, కాణిపాకం దేవస్థానం ఈఓ పట్టెం గురుప్రసాద్ బృందం



**విజయవాడ, అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైయున్న జగన్మాతకు రాష్ట్రం లోని వివిధ దేవాలయాల నుంచి సారె సమర్పించడం సాంప్రదాయంగా వస్తోంది. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లాలోని కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరపున ప్రత్యేక బృందం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకృత అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు.



# సునీల్ కుమార్(ఐపీఎస్)పై వేటు



**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** డిజి ర్యాంక్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ప్రభుత్వం వేటు వేసింది సాధారణ పరిపాలనశాఖ. అఖిల భారత సర్వీసు నిబంధనలు 1969 ప్రకారం వాటిని ఉల్లంఘించినందుకు ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలను తీసుకుంటూ జీవో ఆర్‌టి నెం 1695 జారీచేసింది. అయితే ప్రస్తుతం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఈ ఉత్తర్వులను కాన్ఫిడెన్షియల్ క్రింద అప్‌లోడ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్ పై గుంటూరు జిల్లా నగరపాలెం పోలీస్‌స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన విషయం విదితమే. మరికొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లపై కూడా కఠిన చర్యలకు అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల సమాచారం.

# 3వ ప్రపంచ తెలుగు మహాసభల ముఖ్య సంచాలకులుగా పెన్మత్స రామచంద్రరాజు



**గుంటూరు, అక్టోబర్ 8 (ఆంధ్రపత్రిక):**2026 అమరావతి గుంటూరులో జరుగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల "ముఖ్య సంచాలకులుగా" పెన్మత్స రామచంద్రరాజు నియమించినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. భారతీయ విద్యా భవన్ ప్రాంగణం, గుంటూరులో జరిగిన పాత్రికేయ సమావేశంలో నియామక లేఖలను పి.రామచంద్రరాజుకు, సహ సమన్వయకర్త వాసిరెడ్డి విద్యా సాగర్‌లకు అందించారు. 3,4,5 జనవరి 2026లో జరుగనున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పి.రామచంద్ర రాజు తెలిపారు. డా.కడిమిళ్ల వరప్రసాద్ సహస్రావధాని, రెడ్డప్ప ధవెజి, సింగం లక్ష్మీ నారాయణ, వడ్లమాని రవి, బాబుశ్రీ, అడ్డాల వాసు, అన్నాప్రగడ రవి, లబ్బాం రాజు సునీత, కంచర్ల ఆంజనేయులు, మెడికొండ శ్రీనివాస్ తదితరులు పాత్రికేయ సమావేశంలో పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విఐటి-ఏపీ విశ్వవిద్యాలయం -ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్, -వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. డా.ఎస్.వి.కోట రెడ్డి..

## సామాన్య భక్తులకు సులభతర

# దర్శనమే లక్ష్యం

## మహాలక్ష్మి అవతారాన్ని దర్శించుకున్న డీజీపీ ద్వారక తిరుమలరావు



**విజయవాడ,అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ మంగళవారం మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. డీజీపీ ద్వారకాతిరుమల రావు సతీసమేతంగా అమ్మవారిని దర్శించు కున్నారు. దేవస్థానం అధికారులు సాంప్ర దాయ బద్ధంగా స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులకు సులభతర దర్శనమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచే స్తుందని వివరించారు. విఐపి దర్శనాల కోసం వస్తున్న భక్తులు వారికి కేటాయించిన సమయంలోనే దర్శనం చేసుకోవాలని సూచించారు. మూల నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతుందని, అటువంటి సందర్భాలలో పోలీసులు సహనంతో బాధ్యత నిర్వహించాలని ఆదేశించారు. మూలా నక్షత్రం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ సమయోచితంగా వ్యవహరించాలన్నారు.

# 13న గుంటూరులో ఇండియా పోస్ట్ రన్

- ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- ఎస్ఆర్ఎం వర్శిటీలో టీ-షర్ట్, పోస్టర్లను ఆవిష్కరించిన పోస్ట్ మాస్టర్ జనరల్

**అమరావతి, అక్టోబరు 8 (ఆంధ్రపత్రిక):**జాతీయ తపాలా వారోత్సవాలను పురస్కరించుకుని ఏపీ సర్కిల్ తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న గుంటూరు లో ఇండియా పోస్ట్ రన్ 2024ను నిర్వహించ డానికి ఏర్పాట్లు చేస్తున్నామని విజయవాడ పోస్ట్ మాస్టారు జనరల్ డీఎస్ వీఆర్ మూర్తి పేర్కొన్నారు. ఫిట్ ఇండియా-ఫిట్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో పౌరులందరిలోనూ ఆరోగ్య పరమైన జీవన విదానం అలవర్చాలన్న లక్ష్యంతో ఇండియా పోస్ట్ రన్ కార్యక్రమాన్ని జరుపుతున్నామని ఆయన వివరించారు. మంగళ వారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రన్‌కు సంబంధించిన టీ-షర్ట్, పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. గుంటూరు లాడ్జ్ సెంటర్లో ఉన్న ఆంధ్ర లూథరన్ కళాశాల ఆవరణలో రన్ ప్రారంభమవుతుందనీ, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారని పేర్కొన్నారు. రన్ నిర్వహణలో సహకారం అందిస్తోన్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి పోస్ట్ మాస్టర్ జనరల్ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పోస్ట్మాస్టర్ జనరల్ కే.సుధీర్ బాబు రన్ వివరాలను వెల్లడించారు. తపాలా శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రన్ కార్యక్రమాన్ని మూడు కేటగిరీ ల్లో నిర్వహిస్తున్నామన్నారు. పాల్గొనే వారి వయస్సు, దూరాన్ని బట్టి 10కే, 5కే, మరియు 3 కే రన్లను నిర్వహిస్తున్నామన్నారు. ఆహ్లాదక రంగా సాగే ఈ పరుగులో పాల్గొనేందుకు ఇప్పటి వరకూ 1000 మంది తమ పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని వివరిం చారు. పరుగులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఒక టీ-షర్ట్, ఫినిషింగ్ మెడల్, న్యూట్రిషన్ సపోర్ట్ అందజేయడంతో పాటు అవసరమైన వైద్య సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. 13న జరిగే పోస్ట్ ఇండియా రన్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా గుంటూరు శాసనసభ్యులు గల్లా మాధవి, నజీర్ అహ్మద్లతో పాటు కలెక్టర్, ఎస్పీలు కూడా హాజరవు తున్నారని పేర్కొన్నారు. ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగిన టీ-షర్ట్, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పోస్టల్ అధికారులతో పాటుఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఇంజినీర్-ఇన్-చీఫ్ నయిముల్లా, గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యల్లమందయ్య తదితరులు పాల్గొన్నారు.









ఒంగోలులోని ప్రకాశం భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు "స్వర్ణాంధ్ర ఏ 2047" సంబంధించి విద్య-నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పర్యావరణ సుస్థిరత, సంఘం-సామాజిక అభివృద్ధి మరియు ఆర్థికాభివృద్ధిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి డోలా బాలా వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ గోపాల్ కృష్ణ రోనంకి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు...





కీ.శే లు శ్రీమతి పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కారణంగా నెల్లూరులోని వారి స్వగృహంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని వారి కుటుంబ సభ్యులని పరామర్శించి పార్వతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ పార్లమెంట్ సభ్యులు కెవిపి రామచంద్ర రావు, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితర నాయకులు...

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com